TS-02-0202828

GLOBE 24/7 న్యూస్

ప్రతి క్షణం.. మీ ముందు

రండి ... అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం ... !!
జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారు
సమాజంలో జరుగుతున్న అసమానతలను, అవినీతి,
ఎప్పటికప్పుడు నిజాలను నిర్భయంగా వెలికి తీయాలనే తపన
అవినీతిని అంతమొందించాలనే తాపత్రయం
ఉన్నవారికి సదవకాశం.
నిత్యాన్వేషణ, సామాజిక, రాజకీయాలపై
అవగాహన కలిగివుండి తగిన విద్యార్హతలు ఉన్నవారు.
GLOBE 24/7 న్యూస్ ప్రతి క్షణం.. మీ ముందు
రిపోర్టర్లుగా పనిచేయుటకు
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలోని
జిల్లాలు, నియోజకవర్గాలు
మరియు మండల కేంద్రాల్లో
పనిచేయాలని ఆసక్తిఉన్నవారు
వెంటనే సంప్రదించండి.
ఫోన్ నెంబర్లు :
76740 77551

రంగారెడ్డి | సంపుటి : 1 | సంచిక : 99 | పేజీలు : 8 | మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



## మా పార్టీ బేస్ పెరిగింది..

# ఓటింగ్ శాతం పెరిగింది

**25 మునిసిపాలిటీలలో డిసైడింగ్ పార్టీ గా ఉన్నాం**

**చాలా ప్రాంతాల్లో వైస్ చైర్మన్‌గా గెలుస్తున్నాం**


**చాలా మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉన్నాం**

హైదరాబాద్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు బైంసా, నారాయణపేట్‌లలో బీజేపీ జెండా ఎగురువేయడంపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. బైంసాలో తమ కార్యకర్తలను వేధించి, వందలు కేసులు పెట్టి జైలుకు పంపారని, అయినా ఇక్కడ విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. దీనిలో భాగంగా బైంసా ప్రజలకు రాంచందర్‌రావు ధన్యవాదాలు తెలియజేశారు. ' మా ఓటు శాతం భారీగా పెరిగింది. 25 మునిసిపాలిటీలలో డిసైడింగ్ పార్టీ గా ఉన్నాం. చాలా ప్రాంతాల్లో వైస్ చైర్మన్‌గా గెలుస్తున్నాం. చాలా మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉన్నాం. ప్రతి చోటా మా ప్రాతినిధ్యం పెరిగింది మా పార్టీ బేస్ పెరిగింది. బీఆర్ఎస్ 43 నుంచి 27కు పడిపోయింది. 14 శాతం తగ్గింది. 550 వార్డులు నష్టపోయింది బీఆర్ఎస్. 70 గెలిచినా 2003తో పోలిస్తే కాంగ్రెస్‌కు చాలా - మిగతా3లో

# కాంగ్రెస్‌దే హవా!

- తెలంగాణలో మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు
- 84 స్థానాల్లో కాంగ్రెస్ హవా
- రాష్ట్రంలో 105 మున్సిపాలిటీలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక పూర్తి
- మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా
- ఛైర్మన్ ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం



హైదరాబాద్

పురపీఠాలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. 116 మున్సిపాలిటీల్లో 11చోట్ల ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా 84 చోట్ల పీఠాల్ని కైవసం చేసుకుంది. పూర్తి ఆధిక్యం ఉన్న పట్టణాల్లో ఏకపక్షంగా పురపాలికల్ని చేజిక్కించుకోగా బలం లేనిచోట ఎంఐఎం, ఇండిపెండెంట్లు, ఎక్స్‌అఫిషియో అస్త్రంతో మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 17 పురపాలికల్ని దక్కించుకోగా బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీతో సరిపెట్టుకుంది. బీజేపీ మినహా ప్రధాన పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పీఠాల్ని ఇండిపెండెంట్లు కైవసం చేసుకున్నారు. పార్టీల ఎత్తుకు పైఎత్తులతో అనేక మున్సిపాలిటీల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పురపాలక ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ వార్డుల్ని కైవసం చేసుకుని సత్తా చాటిన కాంగ్రెస్ ఛైర్‌పర్సన్, డిప్యూటీ ఛైర్‌పర్సన్ ఎన్నికలోనూ హవా కొనసాగించింది. 116 మున్సిపాలిటీలకు గానూ 11 పురపాలికల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా మిగిలిన వాటిలో 84 పీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంఐఎం, ఎక్స్‌అఫిషియో ఓటు సహా స్వతంత్రుల బలంతో పట్టణాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మినహా అన్ని పురపీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 పురపాలికల్ని హస్తగతం చేసుకుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10 మున్సిపాలిటీల్ని దక్కించుకుంది. - మిగతా3లో

# ఆత్మరక్షణలో గులాబీ దళం

- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..
- గులాబీ జెండా మళ్ళీ రెపరెపలాడుతుంది" అని ఆ పార్టీ అభ్యర్థులు, నేతలు చేసిన ప్రచారం క్షేత్రస్థాయిలో నీటి మూటగానే మిగిలిపోయింది.
- మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ సగానికి పైగా కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది
- బీఆర్ఎస్ కేవలం 770 వార్డులకే పరిమితం కావడం ఆ పార్టీ బలాన్ని గణనీయంగా తగ్గించినట్లయింది




హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భారత్ రాష్ట్ర సమితిని ఆత్మరక్షణలో పడేలా చేశాయి. "అధికార పక్షంపై వ్యతిరేకత ఉంది.. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. గులాబీ జెండా మళ్ళీ రెపరెపలాడుతుంది" అని ఆ పార్టీ అభ్యర్థులు, నేతలు చేసిన ప్రచారం క్షేత్రస్థాయిలో నీటి మూటగానే మిగిలిపోయింది. వెలువడిన ఫలితాలు బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర నిరాశను మిగిల్చాయి.మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తన హవాను కొనసాగించగా, బీఆర్ఎస్ మాత్రం ద్వితీయ స్థానానికే పరిమితమైంది. మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ సగానికి పైగా కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. బీఆర్ఎస్ కేవలం 770 వార్డులకే పరిమితం కావడం ఆ పార్టీ బలాన్ని గణనీయంగా తగ్గించినట్లయింది. హైదరాబాద్ చుట్టుపక్కల మినహా రాష్ట్రవ్యాప్తంగా గులాబీ పార్టీ గ్రాఫ్ పడిపోవడం ఇప్పుడు - మిగతా3లో



## ప్రపంచం భారత్‌కు వస్తోంది

- ఇండియా ఏఐ సమ్మిట్‌పై ప్రధాని మోదీ
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికిన ప్రధాని మోదీ
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించనున్న ప్రధాని
- 'పలు రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు'

# సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల

**సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం**

**సన్న వడ్లపై బోనస్ కోసం రూ.514.36 కోట్లు విడుదల**

**వానాకాలంలో సన్న వడ్లు అమ్మిన 2.17 లక్షల మంది రైతులకు బోనస్**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు అందించింది. గత ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ వరి సన్న రకాల బోనస్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో సన్న రకాల వరి పంట సాగు చేసిన అన్నదాతలకు క్వింటాల్ ధరపై 500 రూపాయల బోనస్ కోసం 514.36 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక కేటాయింపులు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కీలకమైన పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్‌లో సన్న రకాల వరి పంట సాగు చేసిన 2.17 లక్షల - మిగతా3లో

## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు



- రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్
- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- దేశమంతా సీసీ కెమెరాల అనుసంధానం
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి కీలక వ్యాఖ్యలు

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

- 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- మహిళలకు ఆలయ ప్రవేశం అంశంపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం
- తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు



## పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదని ఆరోపణలు
- పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దు



# లగడపాటి రాజగోపాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ న్న కర్నాటి

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న మాజీ పార్లమెంటు సభ్యులు లగడపాటి రాజగోపాల్ గారికి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కర్నాటి మనోహర్ పారిశ్రామికవేత్త భారత పార్లమెంటు సభ్యులు విజయవాడ నుండి 14వ లోక్ సభకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికయ్యారు ఇతనికి చెందిన లాంకో గ్రూప్ లాంకో విద్యుత్ ఉత్పత్తి చిత్ర నిర్మాణం ఇతర రంగాలలో కృషి చేస్తుంది ఇతను ప్రముఖ నాయకుడు మాజీ మంత్రి పర్వతనేని ఉపేంద్రనాథ్ చౌదరి గారి అల్లుడు లగడపాటి రాజగోపాల్ గారు పార్లమెంటు సభ్యులు నియోజకవర్గం విజయవాడ వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననం ,16,2,1964, వయస్సు 62 సంవత్సరములు వీరు నెల్లూరు జిల్లా సంఘం గ్రామంలో జన్మించినారు రాజకీయ పార్టీ కాంగ్రెస్ వీరి యొక్క జీవిత భాగస్వామి పద్మ అండ్ జానకి లగడపాటి సంతానం ముగ్గురు కుమారులు ఒక కుమార్తె దత్తత నివాసం విజయవాడ వీరి యొక్క మతం హిందూ హైదరాబాదును యూటీగా వద్దంటే వద్దు అని ధర్మ మార్గం అనుసరించారు వివాదాస్పదం పేపర్ స్ప్రే తెలుగు వారంతా ఒక్కటిగా ఉండాలని అలుపెరుగని ఆంధ్ర సమైక్యవాద కోసం 13 2 2014 రోజున లోక్సభలో ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు తెలంగాణ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టే సమయంలో లగడపాటి రాజగోపాల్ గారు పెప్పర్ స్ప్రే చేసిన విషయం దేశంలో ఇది తీవ్రంగా దుమారం రేపింది ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఫిబ్రవరి 2014లో భారత పార్లమెంటులో ఉభయ సభల్లో ఆమోదించి తెలంగాణ రాష్ట్రం గా విడిపోతే రాజకీయ సన్యాసం చేస్తాను అని బహిరంగంగా ప్రకటన చేశారు అన్నట్టుగానే పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం చేస్తున్నట్టు ప్రకటించారు రాజకీయాలలో మాటకు కట్టుబడి రాజీనామా చేశారు చిత్తశుద్ధితో చివరి వరకు సమైక్యాంధ్ర కోసం పోరాడిన వ్యక్తి లగడపాటి రాజగోపాల్ గారు నేడు వారి యొక్క జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి ఎక్కడ, ఏటీఎం, అంటేనే ఎనీ టైం



మనోహర్, కే ఎం ఆర్, అంటేనే కర్నాటి మనోహర్, దిస్ ఇస్ కర్నాటి, దట్ ఇస్ మనోహర్

## రైతుల కష్టాలు అర్థం చేసుకుని సర్పంచ్‌లు స్వంత డబ్బులతో కాలువ పనులు ప్రారంభం



**గ్లోబ్ న్యూస్,దుబ్బాక, ఫిబ్రవరి 16:** దుబ్బాక మండలం పోతారం, అచ్చుమాయపల్లి గ్రామాల సర్పంచ్‌లు పర్స్ దేవరాజ్, రేణుక మల్లేశంలు రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని పంటలు ఎండిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇద్దరూ సమన్వయంతో సొంత డబ్బులతో సిమెంటు పైపులు కొనుగోలు చేసి, హిటాచి మెషిన్‌తో మల్లన్నసాగర్ 4ాణ కాలువలో గండ్లు పూడుస్తున్నారు. ఈరోజు కాలువ పనులు జరిగాయి. ఫోటోలకు ఫోజులు ఇచ్చి రైతులను తప్పుదోవ పట్టించే స్వార్థ రాజకీయ నాయకుల మాటలు నమ్మకుండా, పనులు ఆటంకం లేకుండా ముందుకు తీసుకెళ్లాలని రైతులను సర్పంచ్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొని, సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. రైతులందరూ సహకరించి, పనులు వేగంగా పూర్తి చేయాలని అన్ని గ్రామాల ప్రజలకు పిలుపు ఇచ్చారు.

## పోటీ చేయాలంటున్న కేడర్...

**నెల్లూరు :** తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షాల తీరు మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టి పోటీనిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, అనేక మున్సిపాలిటీలు , వార్డుల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. రాజకీయాల్లో అధికారం కోల్పోయిన వెంటనే చేతులెత్తేయకుండా, ఉనికిని చాటుకోవడంలో బీఆర్ఎస్ విజయవంతమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 730కి పైగా వార్డులను కైవసం చేసుకోవడమే కాకుండా, 15 మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించి, మరో 30 చోట్ల అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. కేటీఆర్ , హరీష్ రావు వంటి నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ క్యాడర్‌ను ఉత్తేజపరచడం పార్టీకి ప్లస్ పాయింట్ అయింది. అధికార పక్షం ప్రలోభాలను ఒత్తిళ్లను తట్టుకుని బీఆర్ఎస్ నిలబడటం చూస్తుంటే, ఆ పార్టీ ఇంకా తన పట్టును పూర్తిగా కోల్పోలేదని అర్థమవుతోంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. వచ్చే నెలలో సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయన్న ప్రచారం ఉన్నప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ స్థాయి సన్నాహాలు కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అనేక మంది కీలక నేతలు పార్టీని వీడటం , మౌనంగా ఉండిపోవడం జగన్ మోహన్ రెడ్డికి అతిపెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు.. ఎన్నికలను బహిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ, ఇప్పుడు స్థానిక పోరుకు కూడా దూరంగా ఉంటే అది ఆత్మహత్య సదృశమే అవుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో వైసీపీ కూడా బీఆర్ఎస్ నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. ఎన్నికల నుంచి తప్పుకోవడం వల్ల ప్రత్యర్థులకు ఏకగ్రీవ విజయాలను కట్టబెట్టినట్లవుతుంది. మిగిలి ఉన్న కేడర్ కూడా ఇతర పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు స్థానిక ఎన్నికల బాధ్యతను తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కోలేమనే భయం కొందరిలో ఉంటే, భవిష్యత్తుపై నమ్మకం లేక మరికొందరు మౌనంగా ఉన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ నాయకత్వం తమ అభ్యర్థులకు అండగా నిలబడి, చట్టపరమైన , రాజకీయ పోరాటాలు చేస్తోంది.

## శివగంగ దేవాలయాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ సిద్ది చంద్రకాంత్ దంపతులు

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** స్వర్గీయ మా అక్క గారు దుర్గం సుశీల గారి మనవడు మరియు నాకు కూడా మనవడు అడిషనల్ ఎస్పీ శ్రీ సిద్ధి చంద్రకాంత్ గారు మరియు వారి యొక్క ధర్మపత్ని మంజుల గారు వీరిద్దరు కూడా మహేశ్వరం రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి యొక్క దేవాలయానికి రావడం జరిగింది వారికి నేను అనగా కర్నాటి మనోహర్ పూర్తిగా వారి వెంబడి ఉండి వారికి అర్చన మరియు పూజలు చేయించి వారికి తీర్థ ప్రసాదాలు అందించిన ప్రధాన పూజారి వీరేశం పంతులుగారు, మరియు అమ్మవారి గుడి పంతులు రాజుగారు వీరు ఇద్దరు పంతులు నా మనవడికి వారి యొక్క ధర్మపత్ని కి అక్కడ ఘనంగా పూజలు నిర్వహించి వారికి హారతులు ఇచ్చుకుంటూ స్వాగతం పలికినారు మరియు నా మనవడు అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ గారు నాతో విన్నవించిన విషయం ఏమిటి అనగా తాతయ్య మీయొక్క మహేశ్వరం గ్రామంలో ఇంత పెద్ద దేవాలయము ఇంత మహత్తరమైన దేవాలయము ఉన్నదని నాకు ఇప్పటివరకు తెలియదు అని నాతో చెప్పిన నా మనవడు మరియు వారికి నేను వివరణ ఇవ్వడం ఏమిటి అంటే ఈ యొక్క దేవాలయము సుమారు 550 సంవత్సరముల క్రితం ఇక్కడ అక్కన్న మాదన్న గార్లు నిర్వహించినారని పురాణాలు చెపుతా ఉన్నవి గ్రంథాలలో వ్రాయబడింది మరియు ఇంకా ముఖ్య విషయం ఏమిటంటే చత్రపతి శివాజీ మహారాజ్ గారు ఇక్కడ పూజలు నిర్వహించి ఇక్కడి నుండి నేరుగా శ్రీశైల పర్వతం వెళ్ళినాడని పురాణాలలో గ్రంథాలలో వ్రాయబడినది మరియు ఈ యొక్క దేవాలయాన్ని 1980లో పూర్తిగా శిథిలావస్థలో ఉన్నటువంటి దేవాలయాన్ని స్వర్గీయ తురై శంకర్ గారు హెడ్మాస్టర్ గారు వారు ముందుండి ఈ యొక్క గుడిని ఈ యొక్క శివగంగను పునర్ నిర్మించారు వారితో పాటు నేను ముందుండి ఆ యొక్క బావికి 12 మోటర్లు పెట్టి నీటిని తోడి శుభ్రపరిచి ఆ యొక్క జాతరను నేను నాతో పాటు గ్రామ పెద్దలు అందరి సహాయ సహకారాలతో నిర్వహించినాము ఈరోజు సుమారు 70000 మంది భక్తులు వచ్చినారని పోలీసు వారి అంచనా మరియు నేడు అన్ని దినపత్రికలలో వ్రాయబడినది నేను చదవబడినాను మరియు ఈ సంవత్సరం అశేష ప్రజానీకం రావడానికి కారణం గత సంవత్సరం ఈ యొక్క శివగంగా ప్రాంగణంలో పెద్దలు గౌరవనీయులు తీగల మహేందర్ రెడ్డి గారు వారి యొక్క కుమారుని వివాహమును మహేందర్ రెడ్డి గారు మరియు వారి యొక్క ధర్మపత్ని ఉషా మేడం గారు సుమారు ఇక్కడ అలంకరణ మరియు డెకరేషన్కు 30 లక్షల



రూపాయలు నా చేతుల నుండి ఖర్చు చేయడం జరిగింది అప్పుడు మహేందర్ రెడ్డి గారు వారి యొక్క కుటుంబ సభ్యులు అందరూ కూడా అమెరికా నుండి వచ్చి ఈ యొక్క దేవస్థానం ను ప్రపంచ దేశాలకు వారి యొక్క శాటిలైట్ ద్వారా తెలియజేయడం జరిగింది అందువలన నిన్నటి శివరాత్రి సందర్భంగా 70000 మంది వచ్చారని మా యొక్క స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ గారు గౌరవ వెంకటేశ్వర్లు గారు అన్ని దినపత్రికలలో వ్రాయించడం జరిగింది మరియు ఇంతమంది భక్తులను నియంత్రించి ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించిన స్థానిక సిఐ గారికి మరియు ఎసిపి గారికి డిసిపి గారికి స్థానిక ఎస్ఐలకు స్థానిక కానిస్టేబుల్ లకు యావత్తు పోలీసు యంత్రాంగానికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఏటీఎం, అంటేనే ఎనీ టైం మనోహర్, కేఎంఆర్, అంటేనే కర్నాటి మనోహర్, దిస్ ఇస్ కర్నాటి, దటీజ్ మనోహర్

## తంగడపల్లి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం అన్నదానం

**శ్రవణ నక్షత్రంలో 105 కలశాలతో**

**అభిషేకం సహస్రనామ అర్చన**

**చేవెళ్ల ఫిబ్రవరి 16 గ్లోబ్ న్యూస్ ):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, తంగడపల్లిలో సోమవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘమాస బహుళ అమావాస్య సందర్భంగా శ్రవణ నక్షత్రంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి 105వ నవకలశ స్నపన తిరుమంజనం (అభిషేకం) భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, పుష్పాలతో స్వామివారికి నిర్వహించిన అభిషేకం ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. అనంతరం సహస్రనామ అర్చనను విశేషంగా నిర్వహించగా భక్తులు స్వామివారి సన్నిధిలో కూర్చొని హరినామ స్మరణలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో నిండిపోయింది. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతతో పాటు చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం గ్రామీణ భక్తి వాతావరణాన్ని ప్రతిబింబించింది. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకోగా, మరికొందరు కుటుంబ సమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టూ భజనలు, గోవింద నామస్మరణలు మార్మోగుతూ ఆ ప్రాంతమంతా తిరుమల క్షేత్రాన్ని తలపించేలా మారింది. ఈ శుభసందర్భంగా గొల్లగూడెంకు చెందిన సుధీర్ రెడ్డి (స్వర్గీయ బాగిరెడ్డి కుమారుడు) స్వామివారికి అభిషేక సేవను సమర్పించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు క్రమపద్ధతిలో కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం విశేషంగా



నిలిచింది. సేవా కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని వడ్డనలు చేయడం గ్రామీణ ఐక్యతను చాటింది. తంగడపల్లి వంటి గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి పరంపర కొనసాగుతోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండి ప్రతి పండుగ, ప్రతి శుభకార్యానికి ఆధ్యాత్మిక దిక్సూచి గా నిలుస్తోందని వారు తెలిపారు. భక్తి, సేవా భావం, సామూహిక సహకారం కలిసిన ఈ మహోత్సవం తంగడపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపతో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం బాగిరెడ్డి భరతమ్మ సుధీర్ సాత్విక విహన్యా రెడ్డి విహాన్షికా రెడ్డి గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు తరలితులు పాల్గొన్నారు

## స్వర్గీయ కంది నవీన్ గారి జ్ఞాపకంలో కర్నాటి మనోహర్



**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** స్వర్గీయ కంది నవీన్ గారు మరణించి సుమారు ఐదు సంవత్సరములు కావస్తున్న కందిని మరువలేని కర్నాటి ఎందుకనగా నాకు అత్యంత సన్నిహితులు నన్ను బాబాయి అని పిలువబడు కంది నవీన్ కానరాని లోకాలకు వెళ్లి సుమారు ఐదు సంవత్సరములు కావస్తున్న మీ కుటుంబ సభ్యులు గాని మీ భార్య బిడ్డలు గాని నీ మన్నాన్పల్లి గ్రామస్తులు గాని మీ కంది వంశం గాని కంది కుటుంబం గానీ వీరందరూ కూడా నిన్ను మరిచిపోయి ఉంటారు కానీ కర్నాటి ఎప్పటికీ మరువడు మరవజాలడు కర్నాటి అంటేనే కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ అనే నినాదంతో ముందుకు నడుస్తున్న ముద్దుబిడ్డ కర్నాటి మనోహర్ అని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాడు కంది నవీన్ నీవు ఏ లోకంలో ఉన్న నిన్ను నేను మరువలేను ఆ భగవంతుని నేను కోరుకునేది ఒక్కటే మీ భార్య బిడ్డలు నీ కొడుకులు మీ వంశం వారందరూ కూడా బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ ఆ భగవంతుని వేడుకుంటా ఉన్నాను కర్నాటి అంటేనే కడదాకా తోడుండేవాడే కర్నాటి అంటేనే కన్నీటిని తుడిచే వాడే కర్నాటి కన్నీటి ధారలను కడదాకా పాలుపంచుకునే వాడే కర్నాటి అదే కర్నాటి మనోహర్ మీ అయ్యా కంది ప్రభాకర్ మరియు నేను అత్యంత సన్నిహితులం మీ అయ్యా నిన్ను మరచి సుమారు ఐదు సంవత్సరములు కావస్తున్న నీ కర్నాటి కాక నిన్ను మరువడు మరువ జాలడు మరువలేడు దిస్ ఇస్ కర్నాటి దట్ ఇస్ మనోహర్ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్ అదే కర్నాటి సాహసం కర్నాటి అంటేనే కన్నీరు తుడిచే వ్యక్తి కంది ఫ్యామిలీ కర్నాటి ఫ్యామిలీ కడదాకా ఉండాలని కోరుకునే మీకాక కర్నాటి మనోహర్ స్వర్గీయ నవీన్ నీవు ఏ లోకంలో ఉన్న నీవు ప్రశాంతంగా ఉండాలని మీకాక కర్నాటి కోరుకుంటా ఉన్నాడు వేడుకుంటా ఉన్నాడు ఓం శాంతి ఓం శాంతి స్వర్గా లోక ప్రాప్తిరస్తు

## ఎమ్మెల్యేలకు సీఎం స్వీట్ వార్నింగ్

**విజయవాడ :** సెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ లో పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కీలక వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మారకపోతే మీకే నష్టం అని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్ లో ఇచ్చే నివేదిక ద్వారా వారిని వారికి అద్దంలో చూపిస్తున్నా అని చెప్పారు. 95-96 మాదిరిగానే ఈసారి నిక్కచ్చిగా ఉంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తం 9 పేరా మీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా అని తెలిపారు. వారికి తెలియని ఇంకొన్ని పేరా మీటర్లు కూడా తన దగ్గర ఉన్నాయన్నారుసిఎం చంద్రబాబు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. వైసీపీ విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని, ఇబ్బందులు అధిగమించిన ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సమస్యలు అయితే మాత్రం ఇంకా చాలా ఉన్నాయి.. ఆదాయం తక్కువ ? ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చిందన్నారు. కేంద్రం సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం.. వ్యవసాయం నుంచి ఎక్కువ ఆదాయం రావాలని ఆకాంక్షించారు.సేవా రంగంలోనూ ఆదాయం మరింత పెరగాలి.. ఒంగోలు పాలకు, అనంతపురం పండుకు ఎంతో డిమాండ్ ఉందని తెలిపారు. ఈ రెండింటి రుచి మరెక్కడా రాదు.. రెండు మూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. అప్పటికి పూర్తిగా గాడిలో పడతాం.. రెండు మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని పేర్కొన్నారు. అమరావతి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నామని పేర్కొన్నారు. ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ వల్ల యాక్సిస్ మరింత పెరుగుతుందన్నారు సిఎం.రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే.. హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు కేటాయించడం బాగుందని తెలిపారు. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదన్న ఆయన.. పశుగ్రాసం, నీళ్లను రైళ్లలో తరలించిన సందర్భాలు ఉన్నాయన్నారు. 2014 ? 19 మధ్య కూడా రైన్ గన్స్ తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది..అప్పుడే హంద్రీనీవాను సీరియస్గా తీసుకున్నామని, దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి.. రాయలసీమలో పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు.ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్లో ఇచ్చే నివేదిక వారి పని తీరుకు నిలువుటద్దమని తెలిపారు. నేను గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా.. మారకపోతే వాళ్లకే నష్టమని హెచ్చరించారు. మొత్తం తొమ్మిది పేరా మీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నానని.. వారికి తెలియని ఇంకొన్ని పేరా మీటర్లు కూడా నావద్ద ఉన్నాయన్నారు. లోకేష్ తన పని తాను చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నా అని.. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్ భయం ? భక్తిలా ఉండాలంటూ చెప్పుకొచ్చారు.

# వల్లభనేని వంశీకి షాక్

**విజయవాడ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ భవిష్యత్తు విషయంలో ఇప్పుడు ఆసక్తి నెలకొంది. 2019లో పార్టీ మారిన ఆయన.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ విషయంలో అనుసరించిన వైఖరి ఇప్పుడు ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది అనే మాట వాస్తవం. ఇక ప్రస్తుతం వైసీపీలో ఉన్న వల్లభనేని వంశీ మోహన్.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే దానికి సంబంధించి స్పష్టత రావటం లేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత, ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వంశీ, మళ్లీ వెనక్కు తగ్గినట్లుగానే కనబడుతోంది.అయితే గ్రామాల్లో ఆయనకు కొంత ఫాలోయింగ్ ఉండటంతో, వంశీ ప్రజల్లోకి వెళ్లాలని ఆ పార్టీ అధిష్టానం కూడా కోరుతున్నప్పటికీ వంశీ దూకుడు ప్రదర్శించడం లేదు. కేసులు భయం కారణంగా వంశీ వెనక్కు తగ్గుతున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చే ఎన్నికల నాటికి గన్నవరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలి అంటే.. కచ్చితంగా వంశీ ప్రజల్లోకి రావాలని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం కూడా వంశీ పై ఉంది.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణల విషయంలో, కూడా వంశీ కాస్త దూకుడు ప్రదర్శించాలని ఆ పార్టీ నాయకత్వం కోరుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వంశీ బయటకు రావడానికి ఇష్టపడటం లేదు. దీనితో గన్నవరం నియోజకవర్గంలో, ఇన్చార్జిను మార్చాలనే ఆలోచనలో కూడా పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తిస్థాయిలో కసరత్తు కూడా చేశారని, అయితే ఒకరిద్దరి నేతలు అధినేత వైఎస్ జగన్ వద్ద నియోజకవర్గ పరిస్థితిని ప్రస్తావించడంతోనే వెనక్కు తగ్గినట్లుగా తెలుస్తోంది.వంశీ అరెస్టు విషయంలో గ్రామాల్లో కొంత సానుభూతి ఉంది అనే ప్రచారం కూడా ఉంది. దీనిని వంశీ వాడుకునే ప్రయత్నం కొంత చేసినప్పటికీ ఆ తర్వాత పరిస్థితులు సహకరించకపోవడంతో మళ్లీ సైలెంట్ అయిపోయారు. ఇక నియోజకవర్గంలో నాయకత్వాన్ని మారిస్తే, భవిష్యత్తులో సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధిష్టానానికి ఇప్పటికే కొంతమంది చెప్పినట్లుగా వైసిపి వర్గాలు అంటున్నాయి. అందుకే వంశీ విషయంలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉందని సమాచారం.

# ‘ప్రపంచం భారత్‌కు వస్తోంది‘

దిల్లీ వేదికగా జరగుతున్న ‘ఏఐ-ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026‘ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదకగా వారికి స్వాగతం పలికారు. ప్రపంచం ఇప్పుడు ఇండియాకు వస్తోందన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను ప్రారంభించడానికి ముందు ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ కోసం దేశ విదేశాల నుంచి ప్రతినిధులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ‘ఏఐపై చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం. దిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల వచ్చిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లు, టెక్ నిపుణులను స్వాగతిస్తున్నా. ఇది మా దేశానికి గర్వకారణం. అలాగే భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడాన్ని ఈ సమ్మిట్ మరింత బలపరుస్తుంది‘ అని ప్రధాని మోదీ రాసుకొచ్చారు. ఏఐ ఇప్పటికే పలు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ‘ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పాలన, పరిశ్రమలు వంటి రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ వినియోగం బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రపంచ స్థాయిలో చర్చలకు ఈ సమ్మిట్ దోహదపడుతుంది. ఈ సమ్మిట్ ఫలితాలు ప్రగతిశీల, వినూత్నమైన, అవకాశాల



ఆధారిత భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడతాయని నేను విశ్వసిస్తున్నా. 1.4 బిలియన్ భారతీయుల వల్లే దేశం ఏఐ మార్పులో ముందంజలో ఉంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆధునిక పరిశోధనలు ఇవన్నీ ఏఐ పట్ల భారత్‌కు ఉన్న ఆశయం, బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయి‘ అని ప్రధాని మోదీ తెలిపారు.

**భారత్ మండపం వేదికగా ఏఐ ఎక్స్‌పో**

ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ దిల్లీలోని మండపంలో జరగనుంది. ఈ సమ్మిట్‌తో పాటు ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో‘ కూడా జరుగుతుంది. దీనిని సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇది ఏఐ పాలసీ, ఇన్నోవేషన్, అమలు ఇలా అన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా రూపకల్పన చేశారు. 70,000 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో ఈ ఎక్స్‌పో ఉంటుంది. గ్లోబల్ టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాల పాల్గొనున్నాయి. ఈ ఎక్స్‌పోలో ఏఐ ఎకోసిస్టంలో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తూ 13 దేశాల పెవిలియన్‌లను ఏర్పాటు చేశారు. పీపుల్-ప్లానెట్- ప్రోగ్రెస్ అనే మూడు ప్రధాన థీమ్‌లుగా ఈ ఎక్స్‌పోను విభజించారు. 300కి పైగా ఎగ్జిబిషన్ పెవిలియన్లు, ప్రత్యక్ష డెమో ప్రదర్శనలు ఉంటాయి. వ్యవసాయం నుంచి విద్య, ఆరోగ్యం వరకు వివిధ రంగాల్లో ఏఐ ఎలా ఉపయోగపడుతుందో ప్రత్యక్షంగా చూపించనున్నారు.

**స్టార్టప్‌లకు భారీ వేదిక**

600కి పైగా హై-పొటెన్షియల్ స్టార్టప్‌లు పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో చాలా వరకు వాస్తవ జీవితంలో ఉపయోగిస్తున్న ూ× సొల్యూషన్లు ఉన్నాయి. 2.5 లక్షలకు పైగా సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 500కు పైగా సెషన్స్, 3,250కి పైగా స్పీకర్లు , ప్యానెలిస్టులతో 500కు పైగా సెషన్లు నిర్వహించనున్నారు. ఏఐ గవర్నెన్స్ నుంచి ఇండస్ట్రీ అప్లికేషన్ల వరకు చర్చలు జరగనున్నాయి. ఏఐ ఇండియా ఇంపాక్ట్ గ్లోబల్ సౌత్‌లో జరగుతున్న తొలి అంతర్జాకీయ సమ్మిట్‌గా గుర్తింపు పొందింది. ఇక ఈ సమ్మిట్‌లో ఇండియా ఏఐ మిషన్ కింద 12 స్వదేశీ ఏఐ ఫౌండేషన్ నమూనాలను ఆవిష్కరించనున్నారు. భారత డేటాసెట్‌లపై శిక్షణ పొంది, దేశంలోని 22 అధికారిక భాషలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు.

# పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. పార్లమెంట్ సజావుగా సాగడం లోక్‌సభలో విపక్షనేతకు ఇష్టం లేదని ఆరోపించారు. కొన్ని ఎన్జీఓలు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని రాహుల్‌కు భోదించాయని, అందుకే ఆయన సభను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. “రాహుల్ గాంధీకి సభ సజావుగా సాగడం ఇష్టం లేదు. అందుకే ఆయన సభలో సమస్యలను సృష్టించడంపై ఆసక్తి చూపిస్తున్నారు. కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తాయని రాహుల్ గాంధీకి కొన్ని ఎన్జీఓలు బోధించాయి. కానీ వారికి ఎప్పటికీ మంచి రోజులు రావు. తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సీట్ల సంఖ్య మరింత తగ్గుతుంది. ప్రతిపక్షాలు సభను అడ్డుకోవడంపై పాలక కూటమికి (ఎన్డీఏ) ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే సభలో పరిస్థితిని చక్కదిద్దడానికి నేను అనేక ప్రయత్నాలు చేశాను. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్, మరికొంత మంది నేతలతో సభ సజావుగా జరగడం గురించి మాట్లాడాను.“ అని కిరణ్ రిజిజు తెలిపారు.

**విపక్ష పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవు : కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

ప్రతిపక్షాల పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దని కాంగ్రెస్‌పై ఒత్తిడి ఉందని తెలిపారు. “చిన్న పార్టీలు తమకు కేటాయించిన సమయాన్ని పార్లమెంట్‌లో ఉపయోగించుకోలేకపోతున్నాయి.



అందుకే అవి రాహుల్ గాంధీపై అసంతృప్తిగా ఉన్నాయి. చిన్న పార్టీల్లో కొన్ని స్పీకర్‌పై విపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై సంతకం కూడా చేయలేదు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు సభ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నామని నాకు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోవడంతో నిరాశలో కూరుకుపోయింది.“ అని రిజిజు వ్యాఖ్యానించారు.

**వాడీవేడీగా బడ్జెట్ సమావేశాలు**

గత నెల (జనవరి) 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అయితే ఈ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా సాగాయి. సభలో గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు మండిపడ్డారు.

**సభను కుదిపేసిన ఆర్మీ మాజీ చీఫ్ బుక్ అంశం**

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకాన్ని సభలోకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకొచ్చారు. అలాగే సభలో ఈ బుక్‌లోని అంశాలకు ప్రస్తావించారు. ప్రధాని మోదీకి సైతం ఈ పుస్తకాన్ని అందిస్తానని రాహుల్ తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ భగ్గుమంది. లోక్‌సభలో రాహుల్ తీరుపై మండిపడింది. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాహుల్‌ను మాట్లాడనివ్వాలని వెల్‌లోకి కాంగ్రెస్ సహా ప్రతిపక్ష సభ్యులు దూసుకెళ్లారు. ఈ క్రమంలో కొందరు స్పీకర్‌పై కాగితాలు విసిరారు. దీంతో ఎనిమిది మంది విపక్ష ఎంపీలను పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

**స్పీకర్ అవిశ్వాస తీర్మానం**

సభలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, 8 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేయడం వంటి కారణాలతో విపక్షాలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. సభను నిర్వహించడంలో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగబద్ధ కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించాయి. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ తదితర పార్టీలకు చెందిన 118 మంది ఎంపీలు ఈ అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన ‘సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‘ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. “రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త ‘జాతీయ భద్రతా నిర్మాణాన్ని‘ ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి ‘ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్‘ ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది“ అని షా అన్నారు.

**సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. “దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు“ అని తెలిపారు. అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. “నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31,



2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం.“ అని అన్నారు.

**భద్రతకు స్వర్ణయుగం**

గత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో ‘స్వర్ణయుగం‘గా అమిత్ షా అభివర్ణించారు. “2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు“ అని వివరించారు.

**ఈశాన్యంలో శాంతి పవనాలు**

ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. “అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం“ అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. “రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడం పైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం“ అని చెప్పారు.

**దిల్లీ పోలీసులకు ప్రశంసలు**

దేశ రాజధాని రక్షణలో దిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. “పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, దిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం“ అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది. మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవండ వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్‌కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు.

**విచారణ పూర్తి షెడ్యూల్**

సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, దర్మాసనం ఏప్రిల్ 7న ఉదయం 10:30 గంటలకు విచారణను ప్రారంభిస్తుంది.

ఏప్రిల్ 7 నుంచి 9 వరకు రివ్యూ పిటిషనర్ల వాదనలు

ఏప్రిల్ 14 నుంచి 16: రివ్యూ వ్యతిరేక పక్షాల వాదనలు

ఏప్రిల్ 21: రీజాయిండర్ సమర్పణలు

ఏప్రిల్ 22: అమికస్ కురియే తుది వాదనలు

నోడల్ కౌన్సిల్లు అండ్ అమికస్ నియామకాలు

2018 శబరిమల తీర్పు సమీక్షించాలనే మద్దతుదారుల తరఫున నోడల్ న్యాయవాదిగా కృష్ణ కుమార్ సింగ్‌ను, వ్యతిరేక పక్షాల తరఫున శాశ్వతి పారిని ధర్మాసనం నియమించింది. అమికస్ కురియేగా సీనియర్ అడ్వకేట్ కే పరమేశ్వర్, సహాయకుడిగా శివం సింగ్ నియమితులయ్యారు. 2018 శబరిమల తీర్పును సమీక్షించాలనే పటిషన్లకు కేంద్ర ప్రభుత్వ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మద్దతు తెలిపారు. అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం అనుమతించిన తీర్పును మళ్లీ పరిశీలించాలని సూచించారు. 2018లో శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని రద్దు చేస్తూ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ ఆచారం లింగ వివక్షగా పేర్కొంది. అయితే ఈ తీర్పుపై భారీ నిరసనలు జరిగాయి. తీర్పును సమీక్షించాలంటూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ కేసును 2019లో 9మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి రిఫర్ చేసింది. 2020 మే 11న రివ్యూ పిటిషన్ల దశలో కూడా న్యాయపరమైన ప్రశ్నలను ప్రధాన ధర్మాసనానికి పంపించే అధికారం కోర్టుకు ఉంటుందని స్పష్టం చేసింది.

**ధర్మాసనం ముందున్న కీలక ప్రశ్నలు**

ఇక 2020లో రూపొందించిన ఏడు ప్రధాన న్యాయపరమైన ప్రశ్నల ఆధారంగానే ప్రస్తుత విచారణ సాగనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు పరిధి ఎంత? ఆర్టికల్ 25 వ్యక్తిగత హక్కులు, ఆర్టికల్ 26 మత సంస్థల హక్కులు మధ్య సంబంధం ఏంటి? వంటి ప్రశ్నలను ధర్మాసనం పరిశీలించనుంది. అలాగే మత సమూహానికి చెందని వ్యక్తి పిల్ ద్వారా ఆచారాలను ప్రశ్నించవచ్చా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## యక్షగానంలో దుమ్మురేపిన దివ్యాంగ బాలలు

ఆంధ్రప్రదేశ్‌లో కూచిపూడి, తెలంగాణలో చిందు భాగవతం లాగే కర్ణాటకలో యక్షగానం ఫేమస్. విశేషం ఏమిటంటే, యక్షగానం ప్రదర్శనలో పురుషులే భాగమవుతారు. స్టేజీపైకి వచ్చి యక్షగానం ప్రదర్శన ఇచ్చేందుకు ఒక్కో కళాకారుడు ఏళ్ల తరబడి శ్రమిస్తుంటాడు. కానీ కొందరు దివ్యాంగ బాలురు కేవలం 6 నెలల శిక్షణతో స్టేజీపై దుమ్మురేపారు. నటన, భావోద్వేగం, పాత్రలకు తగిన ముఖ కవళికలు, ఆకట్టుకునే ఆహార్యంతో భళా అనిపించారు. శిక్షణ, అవకాశం లభిస్తే ఏ కళారూపంలోనైనా తాము రాణించగలరని చాటి చెప్పారు. మంగళూరుకు చెందిన దివ్యాంగ బాలల కళా నైపుణ్యంపై కథనమిది. మంగళూరు నగరంలోని శక్తినగర్‌లో సానిధ్య స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. ఇందులో ఎంతోమంది దివ్యాంగ బాల, బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విద్యాసంస్థలో విద్యార్థులకు చదువుతో పాటు డ్యాన్సింగ్, సింగింగ్, పెయింటింగ్ లాంటి కళలు, స్వయం ఉపాధి పనులనూ నేర్పిస్తుంటారు. సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం సందర్భంగా ఏటా మంగళూరు నగరంలోని అతిపెద్ద కద్రి పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. వీటిని చూసేందుకు యావత్ నగరం నుంచి ప్రజలు తరలి వస్తుంటారు. ఈసారి వార్షికోత్సవం కోసం కొన్ని నెలలు ముందు నుంచే పిల్లలకు వివిధ కళారూపాలలో ట్రైనింగ్ ఇచ్చారు. పిల్లలు యక్షగానం నేర్చుకోవడం చాలా టఫ్. అందుకే ఆరు నెలల ముందు నుంచే ఈవిభాగంలో 15 మంది బాలురకు ట్రైనింగ్‌ను మొదలుపెట్టారు. ఈసారి కద్రి పార్కులో నిర్వహించిన సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవంలో దివ్యాంగ బాలురు ప్రదర్శించిన యక్షగానం అందరినీ ఆకట్టుకుంది. ‘వరాహ అవతారం‘ అనే పురాణ గాథపై బాలురు ఇచ్చిన యక్షగానం ప్రదర్శన అందరి మన్ననలు అందుకుంది. భూదేవిని రక్షించేందుకు విష్ణుమూర్తి ధరించే వరాహ అవతారమే ఈ పురాణ గాథలోని ముఖ్యాంశం. శ్రీమహావిష్ణువు ధరించిన పది ప్రధాన అవతారాలలో వరాహ అవతారం మూడోది. దీనిపై యక్షగానం ప్రదర్శన కోసం ముందుగానే సానిధ్య ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు డైలాగ్‌లను కళాకారులతో చెప్పించి, ప్రత్యేక స్టూడియోలో వాటిని రికార్డు చేయించారు. ఆ రికార్డెడ్ డైలాగ్‌లను కద్రి పార్కులో ఏర్పాటు చేసిన స్టేజీపై ప్రదర్శించారు. ఈ డైలాగ్‌లకు అనుగుణంగా దివ్యాంగ బాలలు అద్భుతంగా జీవకళ ఉట్టిపడేలా భావ వ్యక్తీకరణ చేశారు. వారి ముఖ కవళికలు, కాళ్ల కదలికలు, ఆహార్యం, భావోద్వేగాలను వ్యక్తం చేసిన తీరు వీక్షకుల మనసులను హత్తుకుంది. యక్షగానంలో తమకు కేటాయించిన పాత్రల్లో ఆ బాలలు జీవించిపోయారు. రికార్డెడ్ సౌండ్‌లను వింటూ ఆ పిల్లలు నటిస్తున్నారు అంటే వీక్షకులు ఎవరూ నమ్మలేకపోయారు. అంతగా పాత్రల్లో దివ్యాంగ బాలలు ఇమిడిపోయారు. ఈ యక్షగాన కళారూపం ప్రదర్శనకు కద్రి ఏరియాకు చెందిన కళాకారుడు శరత్ కుమార్ కద్రి దర్శకత్వం వహించారు. సహాయ దర్శకుడిగా సుజీత్ కుమార్ వ్యవహరించారు.

**ఇదే తొలిసారేం కాదు**

సానిధ్య ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలలు యక్షగాన ప్రదర్శన ఇవ్వడం ఇదే తొలిసారేం కాదు. గత 12 ఏళ్లుగా వాళ్లు ఈ క్లిష్టమైన నృత్య కళా విభాగంలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇంతకుముందు గురుదక్షిణ, దేవీ మహత్యం, భక్త ప్రహ్లాద, జాంబవతీ కళ్యాణం, భస్మాసుర మోహిని, లంకా దహనం, శ్రీకృష్ణ జన్మ - కంస వధ, శ్వేతకుమార చరిత్ర, జటాయు మోక్షం, మహిషి మోక్షం, నాగాస్త్ర కుంభకర్ణ కలగ వంటి పురాణ గాథలపై ఈ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన బాలలు ప్రదర్శనలిచ్చారు. సానిధ్య ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలల యక్షగాన ప్రదర్శనలు కద్రి పార్కుకే పరిమితం కాలేదు. వారు రాష్ట్ర రాజధాని బెంగళూరులోని విధాన సౌధ, సుత్తూరు మఠంలలోనూ ప్రదర్శనలిచ్చి ప్రశంసలను అందుకున్నారు. కేవలం 3 నుంచి ఆరు నెలల్లోనే ఏ అంశంపై అయినా యక్షగానాన్ని ప్రదర్శించేలా సిద్ధం కావడం ఈ ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలల ప్రతిభ, అంకితభావాలకు నిదర్శనం.

**‘డైలాగ్స్‌ను వింటూ అద్భుతంగా ప్రదర్శన‘**

‘మేం చాలా ఏళ్లుగా కద్రి పార్క్‌లో సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నాం. మా కల్చరల్ కార్యక్రమాల్లో యక్షగానం అనేది ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఈ సంవత్సరం మా ఇన్‌స్టిట్యూట్ పిల్లలు ‘వరాహావతారం‘ అనే అంశంపై యక్షగానాన్ని ప్రదర్శించారు. కళాకారులతో రికార్డ్ చేయించిన డైలాగ్స్‌ను వింటూ, బాలలు స్టేజీపై ప్రదర్శన ఇచ్చారు. ఆ డైలాగ్స్‌ను మా పిల్లలే స్టేజీపై లైవ్‌గా చెప్పారని చాలామంది అనుకున్నారు. అంత అద్భుతంగా మా వాళ్లు నటించారు. ఆరు నెలల శిక్షణ వల్లే పిల్లలు ఇంత అద్భుతంగా ప్రదర్శన ఇవ్వగలిగారు‘

# ఆత్మరక్షణలో గులాబీ దళం

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.బీఆర్ఎస్ వైఫల్యానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ కు బలమైన ఓటు బ్యాంక్ ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇప్పుడు కాంగ్రెస్ చొచ్చుకుపోయింది. హైదరాబాద్ చుట్టుపక్కల మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని మున్సిపాలిటీల్లో మాత్రమే బీఆర్ఎస్ ప్రభావం చూపగలిగింది. కానీ, ఉత్తర తెలంగాణ, ఉమ్మడి నల్గొండ వంటి ప్రాంతాల్లో పార్టీ గాలి తీసేసింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతమే ఇప్పుడు కూడా కొనసాగింది. అంటే, పార్టీ కొత్తగా ఓటర్లను ఆకర్షించలేకపోయింది. "ప్రభుత్వ వ్యతిరేక ఓటు" తమకే పడుతుందని ఆశించిన బీఆర్ఎస్ కు, ఆ ఓట్లు చీలిపోవడం లేదా కాంగ్రెస్ వైపు మొగ్గడం పెద్ద దెబ్బ. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుసగా ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పార్టీని వీడటం కేడర్ లో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసింది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను నడిపించే నాథుడు కరువవ్వడం బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం.మున్సిపల్ ఫలితాలను విశ్లేషిస్తే, బీఆర్ఎస్ కేవలం 'గ్రేటర్ హైదరాబాద్' పార్టీగా మారుతోందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. సిటీ శివారు మున్సిపాలిటీల్లో ఆశించిన ఫలితాలు వచ్చినప్పటికీ, జిల్లాల్లోని పురపాలికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. నల్గొండ కార్పొరేషన్ ను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం?, కరీంనగర్, నిజామాబాద్ లో బీజేపీ గట్టి పోటీ ఇవ్వడం చూస్తుంటే బీఆర్ఎస్ కు తన సొంత ప్రాబల్యం ఉన్న చోట కూడా పట్టు తప్పుతోందని స్పష్టమవుతోంది.అధికారంలో ఉన్న పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎడ్జ్ ఉండటం సహజమేనని బీఆర్ఎస్ నేతలు సరిపెట్టుకోవచ్చు. కానీ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ వరుస విజయాలు సాధించడం అనేది కేవలం అధికార ప్రభావం మాత్రమే కాదు. కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారంటీలు, పట్టణ మౌలిక సదుపాయాలపై పెట్టిన దృష్టి ఓటర్లను ఆ పార్టీ వైపు తిప్పుకున్నాయి. బీఆర్ఎస్ నేతలు కేవలం సోషల్ మీడియాలో, టీవీ డిబేట్లలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే తప్ప.. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి నమ్మకాన్ని కలిగించడంలో విఫలమయ్యారనేది రాజకీయ విశ్లేషకులు చెప్తున్నమాట.బీఆర్ఎస్ ఇకనైనా తన పంథాను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం హైదరాబాద్ కేంద్రంగా రాజకీయం చేస్తే సరిపోదని ఈ ఫలితాలు హెచ్చరిస్తున్నాయి. వార్డు స్థాయి నుండి కమిటీలను బలోపేతం చేయాలి. కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనకపోవడం పార్టీకి మైనస్ అవుతోంది. కేవలం కేటీఆర్, హరీష్ రావులపైనే భారం వేయడం వల్ల జిల్లాల్లో పట్టు కోల్పోతున్నారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడంలో బీఆర్ఎస్ వెనుకబడిందనే భావన ఉంది.మొత్తానికి, ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ కు ఒక వేక్-అప్ కాల్. రాబోయే ఎన్నికల నాటికైనా పుంజుకోవాలంటే, ఆ పార్టీ తన వ్యూహాలను సమూలంగా మార్చుకోవాల్సిందే. లేదంటే తెలంగాణ రాజకీయాల్లో రెండో స్థానాన్ని కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

**రేవంత్ ట్రాప్ లో గులాబీ టీమ్**

2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి ఆ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఒక సీటు కూడా పార్లమెంట్లో లేకపోగా ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పార్టీ ఓటమిపాలైంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో గులాబీ పార్టీ సరైన వ్యూహాలు రచించలేదు అనే విమర్శలు కూడా వచ్చాయి పంచాయతీ ఎన్నికల్లో సైతం పార్టీ సత్తా చాట లేకపోవడం ఆందోళన కలిగించింది. బలంగా ఉన్న జిల్లాలో కూడా పార్టీ క్యాడర్ అనుకున్న స్థాయిలో ఫలితాలను రాబట్ట లేకపోయింది. ఇక తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంత్రులుగా పనిచేసిన వారి నియోజకవర్గాల్లో కూడా పార్టీ ఓటమి పాలు కావడం అధిష్టానం జీర్ణించుకోలేకపోతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆ పార్టీ ఒకప్పుడు బలంగా కనపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ దెబ్బకు ఈ జిల్లాలో పూర్తిగా గులాబీ పార్టీ కనుమరుగైన పరిస్థితి కనపడుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కటంటే ఒక్క మున్సిపల్ స్థానాన్ని కూడా ఆ పార్టీ కైవసం చేసుకో లేకపోయింది.

నిజామాబాద్ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి ఆ పార్టీకి ఎదురైంది. నిజామాబాద్ జిల్లాలో కూడా పార్టీ ఖాతా తెరవలేదు. 116 స్థానాల్లో ఎన్నికలు జరిగితే కేవలం 13 స్థానాల్లో మాత్రమే పార్టీ విజయం సాధించడం పట్ల అధిష్టానం తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీని వెనక కారణాలేంటి అనేది పక్కన పెడితే నాయకులను మార్చాల్సిందే అనే అభిప్రాయాలు వినపడుతున్నాయి. పార్టీ నేతలు అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ముందుకు వెళ్లడమే మినహా నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం మినహా, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోలేక పోతున్నారని ఆవేదన కేడర్లో వ్యక్తం అవుతుంది. ఎంతసేపు అధిష్టానం మెప్పుకోసం ప్రయత్నం చేయడం మినహా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టకపోవడాన్ని కేడర్ జీర్ణించుకోవడం లేదు. కనీసం ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా పార్టీ బలంగా ప్రభావం చూపించలేకపోవడాన్ని కేడర్ తప్పుపడుతోంది.

# దక్షిణ తెలంగాణ ప్రాంతానికి మహర్దశ

**హైదరాబాద్ :** దక్షిణ తెలంగాణ ప్రాంతానికి మహర్దశ పట్టనుంది. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్ ప్రాజెక్టుపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ లైన్‌కు సంబంధించిన డీపీఆర్ తాజాగా రైల్వే బోర్డుకు చేరింది. ఈ మేరకు అధికారులు కసరత్తు మె?దలు పెట్టారు.తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్. త్వరలోనే కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. వికారాబాద్- కృష్ణా ప్రతిపాదిత రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక తాజాగా రైల్వేబోర్డుకు చేరింది. దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టును కీలకంగా భావిస్తు న్నారు. రూ.2,750 కోట్ల అంచనా వ్యయంతో 130.28 కిమీ మేర దీన్ని రూపొందించారు. రైల్వేబోర్డు అనుమతి లభిస్తే ఈ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కుతుంది. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఎలైన్‌మెంట్ మార్పుచేర్పులతో ఖరారైంది. తొలుత దీనిని 120 కిమీ దూరం ఉంటే.. ఎలైన్‌మెంట్ మారాక 130.28 కి.మీ వరకు పెరిగింది. నిర్మాణ వ్యయం, భూసేకరణ ఖర్చులు కలిపితే అయ్యే మొత్తం ఖర్చు, వచ్చే రాబడి మధ్య చాలా అంతరం ఉందని, ఈ ప్రాజెక్టు లాభసాటి కాదని ముందుగా కేంద్రం అభ్యంతరం తెలిపింది. అయితే దక్షిణ తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని రాష్ట్రం చెబుతోంది. ఈ మేరకు ప్రాజెక్టు చేపట్టాలని కేంద్రాన్ని విన్నవించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో భూసేకరణకయ్యే మొత్తం వ్యయాన్ని భరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇదే విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేసింది.ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్‌లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని తెలిపారు. దాంతో పాటు అలాగే సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా ఈ మార్గాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు వివరించారు. తెలంగాణలో మరో కొత్త హైవే అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు గుడబెళ్లూరు వరకు చేపట్టనున్న 4 లైన్ల జాతీయ రహదారి ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల విడుదలకు పచ్చజెండా ఊపింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. ఈ భేటీలో మహబూబ్‌నగర్- గుడబెళ్లూరు 4 లైన్ల హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల చేసేందుకు గ్రీన్ సిగ్నల్



ఇచ్చారు. మొత్తంగా రూ. 1.60 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపారు.ఇక మహబూబ్‌నగర్- గుడబెళ్లూరు ప్రాజెక్టు హైదరాబాద్ - గోవా ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా ఉంది. దీనివల్ల హైదరాబాద్ నుంచి రాయచూర్, మంత్రాలయం, మరియు గోవా వెళ్లే ప్రయాణికులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. రూ.3,175 కోట్ల వ్యయంతో 80.01 కిలోమీటర్లు హ్యామ్ విధానంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఈ ప్రాజెక్టు చేపట్టనుంది. ఈ రహదారి మహబూబ్‌నగర్ నుంచి మొదలై.. దేవరకద్ర, మరికల్, మఖ్తల్, మాగనూరు మీదుగా గూడెబల్లూరు ( రాయచూర్ సరిహద్దు) వరకు సాగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండటానికి మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మఖ్తల్, మరియు మాగనూరు పట్టణాల వద్ద ప్రత్యేకంగా బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న 2 లైన్ల రోడ్డును 4 లైన్లుగా మార్చడం వల్ల ప్రయాణ సమయం దాదాపు 1.5 గంటలు తగ్గుతుంది. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుంది. హైదరాబాద్ నుంచి గోవా వెళ్లే వారికి ఇది అత్యంత వేగవంతమైన మార్గంగా మారుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగా.. టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. భూసేకరణకు సంబంధించిన నష్టపరిహారం చెల్లింపులు కూడా జరుగుతున్నాయి. ఇక రాష్ట్రంలో మరికొన్ని రోడ్డు ప్రాజెక్టులు కూడా ప్రారంభ దశలో ఉన్నాయి. మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. శ్రీశైలం ఆలయానికి దగ్గరగా ఈ కారిడార్ నిర్మించనున్నారు. దీంతో శ్రీశైలం వెళ్లే వారికి సమయంతో పాటు దూరం తగ్గనుంది.అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ అందించారు.ప్రతిపాదిత కొత్త రైలు లైన్ వికారాబాద్ నుంచి కృష్ణా జంక్షన్ వరకు ఉంది. రైల్వేబోర్డు నుంచి ఆమోదం లభించి.. ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే తెలంగాణలోని పరిగి, కొడంగల్, మక్తల్, నారాయణపేట వంటి ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. అక్కడ పండించే ధాన్యం, పత్తి, మిర్చి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, ఎరువుల సరఫరాతో పాటు సిమెంటు, గ్రానైట్ రవాణాతో పారిశ్రామిక అభివృద్ధికి, కొత్త పెట్టుబడులకు చాలా అవకాశం ఉంటుంది. మె?త్తంగా దక్షిణ తెలంగాణకు మహర్దశ పట్టడంతో పాటు రూపురేఖలు మారిపోతాయి.

# కొత్త సమీకరణాలకు తెర లేపిన కమలం

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ సాధించిన ప్రగతి ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుండగా, క్షేత్రస్థాయిలో ఇంకా ఎదుర్కోవాల్సిన సవాళ్లను కూడా స్పష్టం చేస్తోంది. గతంతో పోలిస్తే ఓట్ల శాతం, సీట్ల సంఖ్య గణనీయంగా పెరగడం ద్వారా కమలనాథులు తమ పట్టును నిరూపించుకున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ తన బలాన్ని చాటుకోగా, దక్షిణాది జిల్లాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.ఈ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అతిపెద్ద విజయం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో బీజేపీ ఇక్కడ చరిత్ర సృష్టించింది. గతంలో కేవలం 13 స్థానాలకే పరిమితమైన పార్టీ, ఈసారి ఏకంగా 30 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీల మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకునే దిశగా అడుగులు వేస్తోంది. బండి సంజయ్ తన కంచుకోటలో సత్తా చాటడం పార్టీకి జాతీయ స్థాయిలోనూ గుర్తింపునిచ్చింది.రాష్ట్రంలోని ఆరు ప్రధాన కార్పొరేషన్లలో మహబూబ్‌నగర్ మినహా బీజేపీ, బీఆర్ఎస్ కంటే



మెరుగైన ఫలితాలు సాధించడం విశేషం. ఈ ఆరు కార్పొరేషన్లలోని 354 డివిజన్లకు గాను బీజేపీ 69 స్థానాలు గెలుచుకోగా, బీఆర్ఎస్ 48 స్థానాలకే పరిమితమైంది. ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ కంటే బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ఆసక్తికరంగా మారింది.బీజేపీ గత ఎన్నికలతో పోలిస్తే తన గ్రాఫ్‌ను గణనీయంగా పెంచుకుంది. గతంలో 239 వార్డుల్లో గెలిచిన బీజేపీ, ఈసారి సుమారు 350 వార్డుల్లో విజయం సాధించింది. గత ఎన్నికల్లో 13 శాతంగా ఉన్న ఓట్ల శాతం, ఈసారి 20 శాతానికి పైగా పెరిగింది. గతంలో ఆమన్‌గల్, మక్తల్‌కే పరిమితమైన చైర్మన్ పదవులు, ఈసారి ఆదిలాబాద్, నారాయణపేట, మెట్‌పల్లి, రాయికల్ వంటి చోట్ల దక్కించుకునే అవకాశం ఏర్పడింది.పార్టీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారి నియోజకవర్గాల్లో ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఆదిలాబాద్ లో పాయల్ శంకర్ ఆధ్వర్యంలో 49 వార్డుల్లో 21 స్థానాలు గెలిచి, ఎక్స్-అఫీషియో సభ్యుల మద్దతుతో చైర్మన్ పీఠానికి చేరువయ్యారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే కె.వెంకటరమణారెడ్డి తన పట్టు నిలుపుకున్నారు. 18 స్థానాలు సాధించారు. నిర్మల్ లో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలో 13 స్థానాలకే పరిమితం కావడం కొంత నిరాశ కలిగించింది. ఆర్మూర్, భైంసా, సిర్పూర్‌లలో పార్టీ ఆశించిన స్థాయిలో సీట్లు సాధించలేకపోయింది.

## కాంగ్రెస్‌దే హవా!

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 మున్సిపాలిటీల్ని చేజిక్కుంది. 2చోట్ల కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడింటికి ఏడు మున్సిపాలిటీల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 9 పురపాలికల్ని దక్కించుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 మున్సిపాలిటీలు దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 10 పురపీఠాల్ని చేజిక్కుంచుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏడింటికి ఏడు పురపాలికల్ని కైవసం చేసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరింటిలో పాగా వేసింది.

**17 మున్సిపాలను దక్కించుకున్న బీఆర్ఎస్**

బీఆర్ఎస్ 17 పుర పీఠాల్ని దక్కించుకుంది. గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, జిన్నారం, ఆలంపూర్, అయిజ, మూడు చింతలపల్లి, ఎల్లంపేట, దుబ్బాక, రాయికల్, ఆసిఫాబాద్, తిరుమలగిరి, గజ్వేల్, చేర్యాల, జమ్మికుంట, సిరిసిల్ల, తూప్రాన్ పురపాలికల్లో గులాబీ జెండా ఎగురవేసింది. బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీని దక్కించుకోగా ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని చేజిక్కుంచుకుంది. పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పురపాలికను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. అంతకుముందు పాలకవర్గాలు కొలువుదీరడంతో కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

నాటకీయ పరిణామాల మధ్య ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, కేతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పురపాలికల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. తొర్రూరు మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల తోపులాట జరిగింది. దీంతో పోలీసులు ఇరువర్గాల నేతలను అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి పీఏపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ వద్ద పోటాపోటీగా నినాదాలు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రసాభాస నెలకొంది. సిరిసిల్ల వైస్‌ఛైర్మన్‌గా బుర్రా నారాయణ పేరును మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. సీల్డ్ కవర్‌లో బుర్రా నారాయణ పేరు లేకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహానికి గురయ్యారు. సీల్డ్‌కవర్‌లో ఛైర్మన్‌గా కళాచక్రపాణి, వైస్‌ఛైర్మన్‌గా సందీప్ పేర్లు ఉన్నట్లు సమాచారం అందడంతో శ్రేణులు ఆందోళనకు దిగాయి.

**11 మున్సిపాలిటీలు వాయిదా**

పలు కారణాల వల్ల ఈరోజు 11 మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక వాయిదా పడింది. ఇందులో ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పట్టణాలు ఉన్నాయి. పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

## సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

**పంటల సాగును ప్రోత్సహించేందుకు**

ఈ నిధుల విడుదలతో పాటు పౌరసరఫరాల సంస్థ వరి బోనస్ కోసం ఇప్పటికే 1939.58 కోట్ల రూపాయలు ప్రాసెస్ చేసి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులు పుష్కలంగా ఉండటం, కీలక వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చే క్రమంలో పంట సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరి ఒక క్వింటా ధరపై 500 రూపాయలు అదనపు బోనస్ ఇస్తుండటంతో సన్న రకాల సాగు గణనీయంగా పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఏ" గ్రేడు ధాన్యం క్వింటాల్ కనీస మద్దతు ధర 2,389 రూపాయలు కంటే బోనస్ 500 రూపాయలు అదనం. ఈ పెండింగ్ బకాయిలు చెల్లించడం వల్ల రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు రైతుల కృషికి తగిన ప్రతిఫలం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం అంకితభావం మరింత బలపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

**ప్రజల సంక్షేమమే ధ్యేయం**

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. సంఖ్యకు పరిమితం చేయకుండా అర్హులైన వారందరికీ తమ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేసిందని పేర్కొన్నారు. జనాభాలో 85శాతం మందికి రేష న్ కార్డులు ఇచ్చి వారికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైన అర్హత ఉన్నవారు ఉన్నట్లయితే వారికి కూడా ఇస్తామన్నారు. ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం లాంటివి అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు.

## మా పార్టీ బేస్ పెరిగింది..

## ఓటింగ్ శాతం పెరిగింది

-మొదటిపేజీ తరువాయి



తక్కువ స్థానాలు వచ్చాయి. రూలింగ్ పార్టీకి ఆశించిన ఫలితాలు రాలేదు. తెలంగాణ హిస్టరీలో మొదటి సారి మునిసిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ గెలుచుకుంది. తెలంగాణ ప్రజలకు, బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపుతున్న. ఎలాంటి పొత్తు లేకుండా మా సొంతంగా కరీంనగర్ మేయర్ స్థానాన్ని గెలిచాం. నిజామాబాద్‌లో మాది సింగిల్ లార్జెస్ట్ పార్టీ అరవింద్, రాకేష్, ధన్పాల్ సూర్యనారాయణ కష్టపడి పని చేశారు. మజ్లిస్ పార్టీ ఓట్లు ఎలా పెరుగుతున్నాయి. బీజేపీ ఎక్కడ వస్తుందో అక్కడ ఈ రెండు పార్టీలు ఎంఐఎం తో కలిసి మేయర్, చైర్మన్ రాకుండా చేశాయి. ఈ మూడు పార్టీల మధ్య ఉన్న దానికి ఏం పేరు ఇవ్వాలి. ప్రజలే వీరి మధ్య సంబంధం ఏంటో చూడాలి. కమ్యునిస్టు పార్టీలు కనుమరుగు అవుతున్నాయి. వాటికి రేవంత్ రెడ్డి ప్రాణం పోసేలా చూస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు ఆలోచన చేయాలి. ఏప్రిల్‌లో ఎస్ఐఆర్ రాబోతుంది. అధికారులు అప్రమత్తంగా దొంగ ఓట్లు తొలగించాలి. ఓటర్లకు తెలియకుండానే వారి ఇళ్లలో ఓట్లను చేరుస్తున్నారు. బీజేపీ నుంచి క్రాస్ ఓటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర వ్యాప్తంగా విప్ జారీ చేశాం' అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

## తెలంగాణలో వలంటీర్ల వ్యవస్థ

**నిజామాబాద్ :** యాసంగి పంట డిజిటల్ సర్వేను పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువును చేరుకోవడానికి, తాత్కాలికంగా వాలంటీర్లు, ప్రైవేట్ సర్వేయర్లను నియమించాలని నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా, 10,621 గ్రామాలలో 19.469 మిలియన్ల సర్వే నంబర్లు ఉన్నాయి. ఈ గ్రామాలలో 9,795 గ్రామాలకు గ్రామ మ్యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. 17.436 మిలియన్ల సర్వే నంబర్లకు అనుసంధానించిన పంట భూములను సర్వే చేసే బాధ్యత ప్రైవేట్ సర్వేయర్లు వాలంటీర్లకు అప్పగించారు. మిగిలిన 826 గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పోడు భూముల సర్వేలను నిర్వహిస్తారు.ప్రతి గ్రామంలో ఒక స్థానికుడిని వాలంటీర్‌గా ఎంపిక చేస్తారు. ప్రతిరోజూ, వారు 150 నుంచి 200 సర్వే నంబర్లకు సంబంధించిన పంటల ఫొటోలను తీసుకొని మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. అధికారులు ఫొటోకు రూ.7 చెల్లింపును నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వం సర్వే కోసం రూ.30.42 కోట్లు కేటాయించింది. వీటిలో రూ.2.93 కోట్లు ఇప్పటికే వర్షాకాల సర్వేకు ఖర్చు చేశారు. మిగిలిన నిధులను ప్రస్తుత రబీ సీజన్ సర్వేను పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు.ఇటీవల, కేంద్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ చావ్లా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమై, డిజిటల్ సర్వేను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని నొక్కి చెప్పారు.బీఎస్సీ అగ్రికల్చర్ డిప్లొమా, ఇతర సైన్స్ అర్హతలు ఉన్నవారు లేదా ఇంటర్మీడియట్ లేదా 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వారు మొబైల్ యాప్‌లను ఉపయోగించడంలో అన్నీ తెలిసి ఉండాలి. సర్వే పూర్తయ్యే వరకు వారు సెలవు లేకుండా పని చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ఈ ఒప్పందంతో.. దేశ రైతాంగానికి ఉరే!

భారత్–అమెరికా మధ్య కుదిరిన తాజా వాణిజ్య ఒప్పందం దేశ రాజకీయాల్లోనే కాకుండా వ్యవసాయ రంగంలోనూ తీవ్ర చర్చకు దారి తీసింది. అమెరికా అధికార వర్గాలు దీన్ని తమ రైతులకు లాభదాయకమని పేర్కొనడంతో..ఈ ఒప్పందం రైతాంగానికి ముప్పుగా మారుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయి. ఈ నేపథ్యంలో, ఈ వాణిజ్య ఒప్పందం దేశ రైతాంగ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న ప్రశ్న మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించడం సైతం సర్వత్రా విమర్శలకు కారణమైంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, పలువురు ప్రతిపక్ష నేతలు ఈ వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయం, పాడి పరిశ్రమలకు సంబంధించిన ప్రయోజనాలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినా, మోడీ ప్రభుత్వం ఎవరి విజ్ఞప్తులను పట్టించుకోకుండా ముందుకు వెళ్లడంతో అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. ఇప్పటికే మోడీ ప్రభుత్వ నిరంకుశపూరిత వైఖరికి నిరసనగా.. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా రైతు సంఘాలు సమ్మె నిర్వహించాయి. ఈ ఒప్పందం మీద అమెరికా మంత్రి బ్రూక్ రోలిన్స్ మాట్లాడుతూ.. ఈ నిర్ణయం అమెరికా రైతులకు లాభదాయకమని అభివర్ణించారు.. కానీ, భారతీయ రైతులకు ఈ ఒప్పందం శరఘాతంలా మారిన విషయం ప్రధాని మోడీ ఆయన పరివారం ఎందుకు గుర్తించడం లేదో? కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అమెరికా సోయాబీన్ ఆయిల్, డిస్టిలర్స్ గ్రెయిన్స్‌కు భారత మార్కెట్ తలుపులు తెరవడం ద్వారా దేశీయ రైతును తన నేలపైనే పోటీ చేయలేని స్థితికి నెట్టివేస్తున్నారు. చౌక విదేశీ దిగుమతులు పాడి, పశుసంవర్ధక రంగాలను కూల్చి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తాయి. 'పంట మనది – లాభం పరాయిది' అనే దోపిడీ విధానాన్ని దేశంపై ప్రధాని మోడీ బలవంతంగా రుద్దుతున్నారు.. ఎంఎస్పీ హామీలతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నేడు అంతర్జాతీయ డంపింగ్‌కు ద్వారాలు తెరిచి రైతును బలి చేస్తోందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.. రైతు రక్షణ ముసుగులో అమెరికా బహుళజాతి సంస్థల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నది. ఈ ఒప్పందం భారత ఆహార భద్రతను బలహీనపరిచే కుట్రనే. దేశానికి సంబంధించిన ఇంతటి కీలక నిర్ణయం తీసుకునే ముందు... రాష్ట్రాలను సంప్రదించక పోవడం, పార్లమెంటులో చర్చ జరపకపోవడం, రైతు సంఘాల అభిప్రాయాన్ని లెక్కలోకి తీసుకోకపోవడం ప్రజాస్వామ్య విలువల స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించారు. ఇది రాజ్యాంగ విలువల్నీ పాతరేయడం కిందకు వస్తుంది. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసి రైతుకు చట్టబద్ధ రక్షణ కల్పించాల్సిన అసవరముంది. దేశాన్ని పోషించే రైతును బలి చేసి ఏ ప్రభుత్వం నిలబడలేదన్న విషయం మోడీ గుర్తించుకోవాలి. ఈ ఒప్పందం పాడి పరిశ్రమపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది. అమెరికా నుండి పౌల్ట్రీ ఉత్పత్తులు, డిస్టిలర్స్ గ్రెయిన్స్ (పశువుల మేతగా వాడేవి) దిగుమతి అయితే, దేశీయ పశు గ్రాసం ధరలు పడిపోయతాయి. పాడి రైతులకు ఆదాయం తగ్గుతుంది. మన అవసరాలకు సరిపడా ఆహారాన్ని మనమే పండించుకోకుండా, దిగుమతులపై ఆధారపడితే.. భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల దేశంలో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. అందుకే రైతులు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)ను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, దానిని ఒక చట్టపరమైన హక్కుగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర జాబితాలో ఉన్న వ్యవసాయం గురించి కేంద్రం నిర్ణయాలు తీసుకునేటప్పుడు రాష్ట్రాలను సంప్రదించ కపోవడంపై ఆగ్రహం కల్పించడం జరుగుతున్నది. వ్యవసాయ రంగంలోకి బహుళజాతి సంస్థల ప్రవేశం వల్ల రైతు కేవలం ఒక 'కూలీ'గా మారిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశం. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం ఇలాంటి ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్ల కేంద్ర–రాష్ట్రాల సయోధ్య పోతుంది. ఇంతటి కీలకమైన మార్కెట్ మార్పులపై పార్లమెంటులో చర్చ జరగకపోవడం వల్ల, భవిష్యత్తులో తలెత్తే లోటుపాట్లను సరిదిద్దే అవకాశం లేకుండా పోతుంది. అమెరికా వంటి దేశాల్లో యాంత్రీకృత వ్యవసాయం వల్ల ఖర్చులు తక్కువ, కానీ భారత్‌లో ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు.. వీరిద్దరి మధ్య పోటీ అనేది అసమానమైనది. ఈ విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ఒప్పందాన్ని వెనక్కి తీసుకొని... భారత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# టీచర్లకు ఎఐ ప్రత్యామ్నాయమా?

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) అనేది ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం అవుతుందా అనే చర్చ జరుగుతోంది. అది ఒక సహాయక సాధనం మాత్రమే. తరగతి గదిలో మానవ స్పర్శ, సానుభూతి, స్ఫూర్తిని ఎఐ భర్తీ చేయలేదని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎఐ అనేది ఉపాధ్యాయుల పాత్రను మెరుగుపరచడానికి ఉద్దేశించింది. అయితే వారిని భర్తీ చేయడానికి కాదంటున్నారు. ఎఐ పరిపాలనా పనులను ఆటోమేట్ చేయగలదు, వ్యక్తిగతీకరిం చిన అభ్యాస అనుభవాలను అందించగలదు.మానవ సంబం ధాలను నిర్మించడానికి, మానసిక మద్దతును అందించడానికి, అర్థవంతమైన అభ్యాస అనుభవాలను సులభతరం చేయడానికి మానవులైన ఉపాధ్యాయులు ఇప్పటికీ చాలా అవసరం. వారి నేపథ్యం లేదా సామర్థ్యాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ ఎఐ సాధనాలు అందుబాటులో ఉంటాయి. విద్యలో ఎఐ అమలులో 'సమానత్వం' అనేది ఒక ముఖ్యమైన అంశంగా ఉండాలి. వ్యక్తిగతీకరించిన బోధన, తక్షణ అభిప్రాయం, లక్షిత జోక్యాలను అందించడం ద్వారా ఎఐ అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థుల ప్రత్యేక అవసరాలు, అభ్యాస శైలిలకు అనుగుణంగా అభ్యాస సామగ్రిని మార్చగలదు. అంతేకాకుండా అభ్యాసకుల గోప్యత, డేటా భద్రత కలిగి ఉంటాయి. విద్యార్థుల డేటాను రక్షించడానికి బలమైన గోప్యతా విధానాలు, భద్రతా చర్యలను కలిగి ఉండటం ఎంతో ముఖ్యం. ఈ ప్రశ్నలు, ఆందోళనలను పరిష్కరించడం ద్వారా, విద్యావేత్తలు విద్యలో ఎఐ అమలు గురించి సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. విద్యలో ఎఐ రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్తులో అనేక ట్రెండ్స్‌ని అనుసరిస్తుంది. విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను తీర్చడానికి అభ్యాస సామగ్రిని, జోక్యాలను సర్దుబాటు చేయడంలో ఎఐ వ్యవస్థలు మరింత అధునాతనంగా మారతాయి. ఈ వ్యక్తిగతీకరించిన విధానం అభ్యాస ఫలితాలను మరింత మెరుగుపరుస్తుంది. ఎఐ –ఆధారిత చాట్‌బాట్‌లు, వర్చువల్ అసిస్టెంట్‌లు సహజ భాషను అర్థం చేసుకోవడంలో, ప్రతిస్పందించడంలో మరింత అభివృద్ధి చెందుతాయి. విద్యార్థులకు తక్షణ మద్దతు, మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. విద్యా డేటాను విశ్లేషించడంలో, విద్యావేత్తల కోసం కార్యాచరణ విధానాలను రూపొందించడంలో ఎఐ అల్గారిథమ్‌లు మెరుగుపడుతూనే ఉంటాయి. ఇది డేటా ఆధారిత నిర్ణయాధికారం, వ్యక్తిగతీకరించిన బోధనను సాధ్యం చేస్తుంది. ఎఐ సాంకేతికతలు అగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీతో అనుసంధానించబడతాయి. ఈ ధోరణులు విద్యను మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మరింత ఆకర్షణీయమైన, సమర్థవంతమైన అభ్యాస వాతావరణాలను




సృష్టిస్తాయి.విద్యలో ఎఐ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. విద్యలో ఎఐని అమలు చేయడం అనేది నమ్మదగిన డేటా లభ్యత, ప్రత్యేక సాంకేతిక నైపుణ్యం వంటి సవాళ్లతో కూడి ఉంటుంది. ఉత్తమ పద్ధతులను అనుసరించడం ద్వారా, విద్యావేత్తలు తరగతి గదిలో ఎఐని విజయవంతంగా అనుసరించి ఫలితాలు సాధించవచ్చు. విద్యా రంగంలో ఆన్‌లైన్ కోర్సుల రూపకల్పన, నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎన్నో అవకాశాలను కలిగిస్తోంది. విద్యావేత్తలను శ్రమతో కూడిన పనులనుండి విముక్తి చేస్తుంది. ఇది సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, కంటెంట్ ఎల్లప్పుడూ ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా ఉండేలా చూస్తుంది. పరిపాలనా పనులను ఇప్పుడు ఎఐ ఉపయోగించి ఆటోమేట్ చేయవచ్చు. దీనివల్ల అధ్యాపకులు తమ దృష్టిని పూర్తిగా విద్యార్థులపై కేంద్రీకరించడానికి అవకా శం ఉంటుంది. అంటే వారు విద్యార్థులకు మరింత సమయం కేటాయించవచ్చు. దీనివల్ల ఏ విద్యార్థి వెనుకబడిపోకుండా చూసుకోవచ్చు. విద్యార్థుల నేర్చుకునే విధానాలను విశ్లేషించడం ద్వారా, 'అడాప్టివ్ ఎఐ' టూల్స్ వారి ప్రత్యేక శైలికి అనుగుణంగా పాఠాలను అందిస్తాయి. టెక్స్ టు –స్పీచ్, విజువల్ రికగ్నిషన్, స్పీచ్ రికగ్నిషన్ వంటి ఎఐ సామర్థ్యాలను ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకోసం ప్రత్యేకంగా రూపొందించవచ్చు. వర్చువల్ ట్యూటర్స్ ప్రాధాన్యత మరింతగా పెరుగుతోంది. ఇవి చాట్‌బాట్‌లా కాకుండా వ్యక్తిగత గురువులా వ్యవహరిస్తాయి. అర్ధరాత్రి సందేహం వచ్చినా, టీచర్ కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా ఎఐ ద్వారా వెంటనే వివరణ పొందవచ్చు. ప్రతి విద్యార్థి గ్రహణశక్తి ఒకేలా ఉండదు. ఎఐ దీనిని గుర్తించి.. పాఠం వినడంలో ఇబ్బంది పడుతుంటే, మరిన్ని ఉదాహరణలతో సులభంగా వివరిస్తుంది. పరీక్షా పత్రాల మూల్యాంకనం, హాజరు వంటి పరిపాలనా పనులను ఎఐ చూసుకుంటుంది. దీనివల్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు, సృజనాత్మకతను నేర్పడంపై ఎక్కువ సమయం కేటాయించగలరు. ఏ విద్యార్థి పరీక్షల్లో వెనుకబడే అవకాశం ఉందో ఎఐ డేటాద్వారా ముందే గుర్తించి ఉపాధ్యాయులను హెచ్చరిస్తుంది. ఎఐ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు. వారి సామర్థ్యాలను పెంచడానికి మాత్రం ఎంతగానో ఉపయోగపడుతుంది.

# కౌన్సిల్ సంఖ్యాబలం? నాయకత్వ పోరాటం

తెలంగాణ పట్టణ రాజకీయాల్లో మరో కీలక మలుపుకు నేడు తెరలేపుతోంది. వార్డు సభ్యుల ఎన్నికలతో వ్యక్తమైన ప్రజా తీర్పు ఇప్పుడు మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల రూపంలో అధికార నిర్మాణంగా మారబోతోంది. పట్టణ స్థానిక సంస్థలు కేవలం పరిపాలనా యంత్రాంగాలే కావు; ప్రజల దైనందిన జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, పౌర సేవల నాణ్యత ? ఇవన్నీ ఇక్కడే నిర్ణయ మవుతాయి. అందుకే ఈ ఎన్నికలు స్థానిక రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర రాజకీయ దిశను సూచించే సూచికలుగా భావించబడు తున్నాయి. ప్రజాస్వామ్యంలో అత్యంత దగ్గర స్థాయిలో జరిగే ఈ ప్రక్రియలో ప్రజల అభిప్రాయం, పార్టీల వ్యూహాలు, స్థానిక సామాజిక సమీకరణాలు కలిసి ఒక సమగ్ర రాజకీయ దృశ్యాన్ని సృష్టిస్తున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ మొత్తం రాజ్యాంగబద్ధ వ్యవస్థలో భాగంగా జరుగుతోంది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను పర్యవేక్షిస్తూ నియమ నిబంధనలను అమలు చేస్తున్నది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం. ఎన్నికల షెడ్యూల్ నుంచి ఫలితాల ధృవీకరణ వరకు ప్రతి దశలో పారదర్శకత, చట్టబద్ధతను కాపాడే బాధ్యత ఈ సంస్థపై ఉంది. వార్డు సభ్యుల ఎన్నికల అనంతరం కౌన్సిల్ ఏర్పడుతుంది. ఆ కౌన్సిల్‌లోని ఎన్నికైన సభ్యులే మేయర్ లేదా చైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఈ విధానం ప్రత్యక్ష ప్రజా తీర్పు మరియు ప్రతినిధి ప్రజాస్వామ్యం మధ్య సమతుల్యతను సూచిస్తుంది. కొన్ని చోట్ల ఎక్స్–ఆఫిషియో సభ్యుల పాత్ర, చట్టపరమైన వివరణలు, పార్టీ విప్‌లు వంటి అంశాలు ఎన్నికల ఉత్కంఠను పెంచుతాయి. ప్రస్తుతం నిర్వహించిన పట్టణ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కవర్ చేశాయి. వేల సంఖ్యలో వార్డుల్లో జరిగిన పోటీ పట్టణ ఓటర్ల చైతన్యాన్ని ప్రతిబింబించింది. నీటి సరఫరా, పారిశుధ్యం, ట్రాఫిక్, రహదారులు, పట్టణ ప్రణాళిక, పన్నుల నిర్వహణ వంటి సమస్యలు ఎన్నికల ప్రధాన అజెండాగా నిలిచాయి. స్థానిక సమస్యలపై స్పష్టమైన హామీలు ఇచ్చిన అభ్యర్థులకు ప్రజలు ప్రాధాన్యం ఇచ్చినట్టు ఫలితాల ధోరణి సూచిస్తోంది. పట్టణ ఓటరు ఇప్పుడు అభివృద్ధి, సేవల నాణ్యత, పరిపాలనా సమర్థత ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నాడనే అభిప్రాయం బలపడుతోంది.ఫలితాల పరంగా చూస్తే పట్టణ రాజకీయాల్లో స్పష్టమైన పోటీ కనిపించింది. అధికారంలో ఉన్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనేక పట్టణాల్లో ముందంజలో నిలవడం ద్వారా కౌన్సిళ్లలో ఆధిక్యాన్ని సంపాదించింది. రాష్ట్ర నాయకత్వం, ముఖ్యంగా రేవంత్ రెడ్డి ముందుంచిన అభివృద్ధి,



సంక్షేమ దృక్కోణం పట్టణ ఓటర్లపై ప్రభావం చూపిందనే విశ్లేషణ వినిపిస్తోంది. కౌన్సిల్‌లో స్పష్టమైన సంఖ్యాబలం ఉన్న చోట మేయర్, చైర్మన్ ఎన్నికలు సులభతరంగా జరిగే అవకాశం ఉంది. అయితే పట్టణ రాజకీయాల్లో స్థానిక నాయకత్వం, వ్యక్తిగత ప్రభావం కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రధాన ప్రతిపక్షంగా నిలుస్తున్న భారత్ రాష్ట్ర సమితి అనేక పట్టణాల్లో గట్టి పోటీ ఇచ్చింది. గత పాలనలో చేపట్టిన పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని ప్రధానంగా ప్రస్తావిస్తూ ఈ పార్టీ తన బలం నిలబెట్టుకునే ప్రయత్నం చేసింది. కొన్ని కౌన్సిళ్లలో స్పష్టమైన మెజారిటీ దక్కకపోయినా, కీలక స్థానాల్లో ప్రభావం చూపే స్థాయిలో సభ్యత్వాన్ని సాధించింది. హంగ్ పరిస్థితుల్లో ఈ పార్టీ పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. స్వతంత్ర సభ్యుల మద్దతు, వ్యూహాత్మక చర్చలు, రాజకీయ సమన్వయం ? ఇవన్నీ నాయకత్వ ఎన్నికల్లో నిర్ణయాత్మకంగా మారవచ్చు. పట్టణ స్థాయిలో విస్తరణ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కూడా గణనీయ ప్రదర్శన కనబరిచింది. మధ్యతరగతి పట్టణ ఓటర్లను ఆకర్షించే అభివృద్ధి వాదన, స్థానిక సమస్యలపై దృష్టి ఈ పార్టీకి కొన్నిచోట్ల కీలక స్థానాలను తెచ్చిపెట్టాయి. ఇదే సమయంలో నగర ప్రాంతాల్లో ప్రభావం కలిగిన ఆల్ ఇండియా మజ్లిస్–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ తన సామాజిక ఆధారాన్ని నిలబెట్టుకుంటూ కొన్ని కౌన్సిళ్లలో ప్రభావాన్ని కొనసాగిస్తోంది. ఈ వైవిధ్యం పట్టణ రాజకీయాల బహుముఖ స్వరూపాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ ఎన్నికలలో ముఖ్యంగా గమనించాల్సిన అంశం హంగ్ కౌన్సిళ్ల పెరుగుదల. అనేక పట్టణాల్లో ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో స్వతంత్రులు, చిన్న పార్టీలు కీలక పాత్రలోకి వచ్చాయి.

ఇలాంటి సందర్భాల్లో రాజకీయ చర్చలు, కూటములు, వ్యూ హాత్మక మద్దతులు ప్రధానమవుతాయి. సభ్యుల నిర్ణయాలు, పార్టీ విప్‌లు, చట్టపరమైన పరిమితులు ? ఇవన్నీ కలిసి నాయకత్వ ఎన్నికల దిశను నిర్ణయిస్తాయి. ప్రజాస్వామ్యంలో చర్చా సంస్కృతి, రాజీ రాజకీయాలు ఇక్కడ స్పష్టంగా కనిపి స్తాయి. మేయర్ లేదా చైర్మన్ పదవి పట్టణ పాలనలో కేంద్ర స్థానం. పట్టణ బడ్జెట్ వినియోగం, అభివృద్ధి ప్రాధాన్యాల నిర్ణయం, పౌర సేవల సమన్వయం, పరిపాలనా పర్యవేక్షణ ? ఇవన్నీ నాయకత్వంపై ఆధారపడి ఉంటాయి. కౌన్సిల్‌తో సమ న్వయం సాధించడం, అధికార యంత్రాంగంతో సమర్థంగా పని చేయడం, ప్రజా సమస్యలకు వేగంగా స్పందించడం ? ఇవి విజయవంతమైన పట్టణ పాలనకు అవసరమైన లక్షణాలు. అందువల్ల ఈ ఎన్నికలు కేవలం రాజకీయ విజయాల కొలమానం కాకుండా పట్టణ ప్రజల జీవన నాణ్యతను ప్రభావితం చేసే నిర్ణాయక దశ. పూర్వ ఎన్నికలతో పోలిస్తే పట్టణ ఓటర్ల ప్రాధాన్యతల్లో మార్పు కనిపిస్తోంది. వ్యక్తిగత సేవా చరిత్ర, స్థానిక సమస్యలపై అవగాహన, అభివృద్ధి దృక్కోణం ? ఇవి అభ్యర్థుల ఎంపికలో కీలక ప్రమాణాలుగా మారాయి. పార్టీ గుర్తింపు ఉన్నప్పటికీ, స్థానిక నాయకత్వం ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఇది పట్టణ ప్రజాస్వామ్యంలో పరిపక్వతకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.పార్టీల వ్యూహాల పరంగా చూస్తే స్పష్టమైన సంఖ్యాబలం ఉన్న చోట నాయకత్వ ఎన్నికలు సులభంగా జరిగే అవకాశం ఉంది. హంగ్ పరిస్థితుల్లో మాత్రం చర్చలు, మద్దతు సమీకరణాలు కీలకం. ప్రతి పార్టీ తనకు అనుకూలమైన కూటమి నిర్మాణానికి ప్రయత్నిస్తోంది. స్వతంత్ర సభ్యుల ప్రాధాన్యం పెరగడంతో రాజకీయ చాతుర్యం పరీక్షకు లోనవుతోంది. ఈ ప్రక్రియ మొత్తం పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చు. మొత్తం మీద ఈ పట్టణ ఎన్నికలు తెలంగాణ రాజకీయ దిశను ప్రతిబింబిస్తున్నాయి. ప్రజా తీర్పు ఆధారంగా ఏర్పడే కౌన్సిళ్లు, వాటి నుంచి ఎన్నికయ్యే నాయకత్వం పట్టణాభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించే సామర్థ్యం కలిగి ఉంది. పారదర్శక పరిపాలన, సమర్థ సేవల అమలు, ప్రజల భాగస్వామ్యం ? ఇవే విజయవంతమైన పట్టణ పాలనకు మూల స్తంభాలు. నేడు జరుగుతున్న మేయర్, చైర్మన్ ఎన్నికలు ఆ దిశగా కీలక అడుగు. పట్టణ ప్రజాస్వామ్యం బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి స్థిరంగా ముందుకు సాగుతుంది. తెలంగాణ పట్టణ రాజకీయాల్లో ఈ ఎన్నికలు ఒక కీలక మైలురాయిగా నిలిచి, భవిష్యత్ పాలనా రూపురేఖలను నిర్దేశించనున్నాయి.

## సీఎం గారూ.... మీరు మొదలుపెట్టిన ఆటకు

# నేను ముగింపునిస్తా





**బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి సీఎం, మంత్రులు చేసిన కుట్రలన్నీ తెలుసు**

**కంటికి కన్పించిన కుట్రలెన్నో చేశారు...**

**బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల ఎదుట వాళ్ల కుట్రలు పటా పంచలైనయ్**

**కొంతమంది చిటెకెలు వేసి ఇది రాజకీయం అని హేళన చేశారు...చివరకు ఏమైంది?**

**చివరకు మీరు (సీఎం) సాధించిందేమిటి?**

**మీ మధ్య జరిగిన చీకటి ఒప్పందాలేమిటి?**

**రేవంత్ రెడ్డి....6 గ్యారంటీల అమలుపై ఇక రిక్వెస్టుల్లేవ్...**

**మీ మెడలు వంచేదాకా పోరాడుతూనే ఉంటాంక**

**రీంనగర్ వేదికగా బండి సంజయ్, బీజేపీ సైనికుల దమ్ము ఏందో చూపిస్తాం**

**కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో... మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా... మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం... నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు.
.కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా ఉంది.నిన్న క్రికెట్ లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం సాధించింది. కరీంనగర్ గడ్డపై జరిగిన ఈ మున్సిపల్ కబడ్డీ ఆటలో ఇతర పార్టీలన్న కుట్రలు చేసినా బీజేపీ మేయర్ కప్ గెలుచుకుంది. బీజేపీని ఓడించేందుకు చెప్పలేని, కంటికి కన్పించని కుట్రలెన్నో జరిగాయి. అధికారం చేతిలో ఉంది కదా అని... బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా... మమ్ముల్ని ఓడించేందుకు కుట్రలు జరిగాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ కలిసి రెండ్రోజులుగా జరుగుతున్న కుట్రలను చూసి ప్రజలే విస్తుపోయారు. ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటున్నారా? అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగాలన్నా, తెలంగాణ వచ్చినా కరీంనగర్ వేదికగా మార్పు మొదలైన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంటే రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటై కుట్ర చేశాయి.
కానీ మేం ప్రజల సహకారం, అమ్మవారి ఆశీస్సులతో ఆ కుట్రలన్నీ భగ్నం చేశాం.2005లో ఇదే రోజున నేను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైనప్పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించుకున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు, నీతిమంతులు... అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా లక్ష్యం. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నా. కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పునిచ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.బాధాకరమైన విషయం ఏంటంటే... బీజేపీకి మేయర్ పదవి రాకుండా ఉండేందుకు జరిగిన కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భాగస్వాములు కావడం ఆశ్చర్యం కలిగించింది. గత రెండ్రోజులుగా అనేక కుట్రలు చేశారు. ఇబ్బంది పెట్టారు. నేను నమ్ముకున్న అమ్మవారి ఆశీస్సులు, ఎములాడ రాజన్న, కొండగట్టు అంజన్న, పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవార్ల దీవెనలతో వాటిని అధిగమించినం.నేనడుగుతున్నా... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మున్సిపల్ ఎన్నికలకు ముందు వాళు (కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం) ఆట స్టార్ట్ చేశారు. బీజేపీ ఆ ఆటకు ముగింపు ఇవ్వబోతున్నా.
ముఖ్యంగా కాంగ్రెస్ కు ఛాలెంజ్ విసురుతున్నా... ఎక్కడికక్కడ 6 గ్యారంటీలను అమలు చేసేదాకా మీ మెడలు వంచుతాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతాం. అందుకు కరీంనగరే వేదిక కాబోతోంది. గత రెండ్రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను చూసి మేం భయపడలే. కనీస వ్యూహం, ఎత్తుగడలకు లేకుండా వ్యవహరించిన తీరును చూసి మేమంతా నవ్వుకున్నాం. ఈ విషయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల పంథాను చూసి అభినందించకుండా ఉండలేకపోతున్నా. ప్రజాస్వామ్య తీర్పును శిరసావహించాలనే ఉద్దేశంతో పార్టీ నిర్ణయానికి భిన్నంగా వ్యవహరించిన తీరు గొప్ప విషయం.ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోవడానికి, బీజేపీ సైనికులను అడ్డుకోవడానికి హైదరాబాద్ శివారులోని లియోనియో రిసార్ట్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేయని కుట్రలు లేవు. అయినా ఏం సాధించారు? ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోలేకపోయారు? బీజేపీ సైనికులను అడ్డుకోలేకపోయారు? కాంగ్రెస్ మేయర్ ఎన్నికలో ఎలాంటి కుట్ర లేదని, కాంగ్రెస్ కు సంబంధం లేదని ముఖ్యమంత్రి చెప్పే దమ్ముందా? మీ కుట్ర ఉందని నేను నిరూపిస్తా.కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయోం పూర్తిగా సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విషయంలో ఆయన చేయని సాయం లేదు. హ్యాట్సాఫ్... జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సహకరించారు. వారికి ధన్యవాదాలు. కరీంనగర్ గెలుపుకు ప్రధాన కారణం నరేంద్రమోదీ ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధే కారణం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిది. వీరితోపాటు కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారు. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి బీజేపీ కార్యకర్తలు వచ్చి కరీంనగర్ లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తీరు అభినందనీయం.

# కాంగ్రెస్‌కు గూడెం మహిపాల్ రెడ్డి గట్టి షాక్

**హైదరాబాద్ :** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు గట్టి షాక్ ఇచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశారు. ముఖ్యంగా ఇస్నాపూర్‌లో తన ఎక్స్ అఫీషియో ఓటుతో బీఆర్ఎస్ చైర్మన్‌ను గెలిపించుకున్న అనంతరం, తనదైన శైలిలో బుల్లెట్ దిగిందా లేదా? అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. బీఆర్ఎస్ తరపున మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి పేరుతో 2024 జూలైలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ సమయంలో ఆయనపై ఈడీ దాడులు జరిగాయి. పలు రకాల సమస్యలు రావడంతో ఆయన పార్టీ మారారు. మొదట్లో బీజేపీలో చేరుతారన్న ప్రచారం జరిగినా చివరికి కాంగ్రెస్ లోనే చేరారు. అయితే కాంగ్రెస్‌లో చేరి తాను పెద్ద తప్పటడుగు వేశానని, ఆ పార్టీ వల్ల తనకు లేదా నియోజకవర్గానికి వెంట్రుక వాసి కూడా ప్రయోజనం కలగలేదని



సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు గుర్తింపునిచ్చింది గులాబీ జెండానేనని ఆయన బహిరంగంగానే ప్రకటించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపించడానికి ఆయన ప్రచారం చేశారు.. పని చేశారు కానీ.. ఆ పార్టీలో మళ్లీ అధికారికంగా చేరలేదు. మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని మొదటి నుంచి స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేతలు కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ మొదటి నుంచీ వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి, అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేదని రగడ చేయడం వంటి ఘటనలు ఆయనపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేశాయి. ఈ వర్గపోరు కారణంగానే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో ఇమడలేక తిరిగి బీఆర్ఎస్ బాట పట్టారు. మహిపాల్ రెడ్డి సోదరుడు ఇప్పటికే బీఆర్ఎస్‌లో చేరడం, స్వయంగా ఎమ్మెల్యేనే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునివ్వడం వంటి పరిణామాలు ఆయన పునరాగమనాన్ని సూచిస్తున్నాయి. అయితే, మున్సిపాలిటీల్లో పార్టీని గెలిపించినప్పటికీ, ఆయనను మళ్లీ అధికారికంగా చేర్చుకునే విషయంలో బీఆర్ఎస్ అధిష్టానం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. పార్టీ కేడర్ సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని వేచి చూసే ధోరణిని అవలంబిస్తోంది. ప్రస్తుతం పటాన్ చెరు నియోజకవర్గానికి ఆదర్శ్ రెడ్డిని ఇంచార్జ్ గా నియమించారు. ఇటీవలి కాలంలో ఆయనే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ మహిపాల్ రెడ్డిని చేర్చుకుంటే ఆయన అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉంది

# 3 పార్టీలు కలిసి బీజేపీని ఓడించారు

**నిజామాబాద్ :** నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి బీజేపీని ఓడించి కార్పొరేషన్ ను కైవసం చేసుకున్నాయని మండిపడ్డారు. స్వల్ప మెజార్టీతో తాము మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కోల్పోయామని చెప్పారు. ఈ మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ పూర్తి కాకముందే మేయర్ పీఠాన్ని బీజేపీ ఎక్కుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు."ఇది నా మాటగా చెబుతున్నాను. మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ ముగిసేలోపు సీన్ రివర్స్ చేసి చూపిస్తాం" అని అర్వింద్ అన్నారు. ఇక్కడికి అక్బరుద్దీన్ ఒవైసీ వచ్చి హిందువులను దూషించినా... ఆత్మాభిమానాన్ని చంపుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో కలిసిపోయాయని తీవ్ర విమర్శలు చేశారు.కాళేశ్వరం, కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. ఈ పొత్తుల వెనుక ఆ రహస్యాలు దాగున్నాయని ఆరోపించారుపోలీసులు కూడా రాజకీయ రంగుపులుముకుని బీఆర్ఎస్ కార్పొరేటర్‌ను ఎత్తుకెళ్లి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేలా చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కరీంనగర్‌లో మేయర్ ఓటింగ్‌కు దూరంగా ఉన్న బీఆర్ఎస్... నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "కరీంనగర్ మీదనే ఎందుకు ప్రేమ? నిజామాబాద్ మీద ఎందుకు లేదు?" అని ప్రశ్నించారు.

## చౌదారం, గుండారం గుట్టల ప్రాంతంలో పులి సంచారం

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**సిద్దిపేట :** చిన్నకోడూరు మండలం చౌదారం మరియు గుండారం గుట్టల పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో, సిద్దిపేట రూరల్ సిఐ. శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ. చంద్రమోహన్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు అటవీ శాఖ అధికారులు మరియు పూణే నుండి వచ్చిన ప్రత్యేక రెస్క్యూ టీమ్ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. పులి కదలికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా చౌదారం మరియు గుండారం వైపు నుండి అటవీ ప్రాంతంలోకి వెళ్లే రెండు ప్రధాన మార్గాలను మూసివేయడమైనది. సామాన్య ప్రజలు, గొర్రెల కాపరులు అడవిలోకి వెళ్లకూడదని సిఐ శ్రీను తెలిపారు. శుక్రవారం రోజున ఒక దూడను చెట్టుకు కట్టేసిన ప్రాంతంలో పులి సంచరించినట్లు అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం రెస్క్యూ టీమ్ పులిని పట్టుకునే ప్రయత్నాల్లో ఉందని,ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాలకు లేదా పొలాలకు వెళ్లవద్దని సూచించారు.చౌదారం, విఠలాపూర్, గంగాపూర్, మాచాపూర్, కిష్టాపూర్, మల్లారం, అనంతసాగర్, రంగాయపల్లి, ఎల్లాయిపల్లి, కమ్మర్లపల్లి, మైలారం, అల్లిపూర్ మరియు గుండారం గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సిఐ శ్రీను కోరారు.వన్యప్రాణి సంరక్షణ మరియు ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ పోలీసు మరియు అటవీ శాఖ అధికారులకు సహకరించాలని సిఐ. శ్రీను విజ్ఞప్తి చేశారు.

## అగ్నిలో ఆహుతి అయిన ఇల్లు.. రోడ్డున పడిన పేద కుటుంబం

**ఎవరైనా సహాయం చేస్తారా అని ఎదురుచూపు**

**ఇన్నేళ్ల నుండి సంపాదించుకున్నదంతా అగ్నిలో కాలిపోతే కట్టు బట్టలతో బయటపడిన కుటుంబం**

**ఇంత నష్టం జరిగినా ప్రభుత్వం స్పందించక నాయకులు స్పందించకపోవడంతో బిక్కు బిక్కు మంటున్న దళిత కుటుంబం**



**దేవనకొండ :** మండల పరిధిలో కరివేముల గ్రామంలో మాదిగ రంగనాయకులు తనకున్న సొంత స్థలంలో కొన్ని సంవత్సరాల నుండి గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆ క్రమంలో ఆదివారం అందరూ పనులకు వెళ్లిన సమయంలో రంగనాయకులు తల్లి గంగమ్మ ఇంట్లోనే ఉండి టీ కాచుకుందామని గ్యాస్ వెలిగించింది. గ్యాస్ లీకేజ్ వల్ల మంటలు చెలరేగడంతో ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి బయటకు పరిగెత్తుకొచ్చింది అంతులోపే గుడిసె మొత్తం కూడా అగ్నిలో ఆహుతి అయిపోయింది. చుట్టుపక్కల ఉన్నవారు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా అది వచ్చేలోపే గుడిసె పూర్తిగా దగ్ధమై బూడిదైపోయింది. ఏం చేయాలో తెలియక తల్లి నోరు కొట్టుకుంటూ రోదించింది. కుటుంబ యజమాని రంగనాయకులు మీడియాతో మాట్లాడుతూ.. తమ్ముడు పెళ్లి కోసం అని రెండు లక్షలు రూపాయలు నగదు అప్పుగా తీసుకొచ్చి ఇంట్లో పెట్టమని అలాగే తన తల్లి తన భార్యది మూడు తులాలు బంగారం, 20 తులాల వెండి, అగ్నిలో ఆహుతి అయిపోయిందని ఆహార ధాన్యాలు, వంట పరికరాలు, కట్టుకునే బట్టలు, దుప్పట్లు తన భార్యది కుట్టు మిషన్, పూర్తిగా కాలిపోయావని విలవిల కన్నీరు వీడుస్తూ బాధపడ్డాడు. ఉండడానికి ఇల్లు లేక కట్టుకోవడానికి బట్టలు లేక తినడానికి ఆహారం లేక చాలా ఇబ్బంది పడుతున్నామని మా మీద దయవుంచి ప్రభుత్వం సహాయం చేయాలని అలాగే నాయకులు, మానవతావాదులు, కులాలకు మతాలకు అతీతంగా వచ్చి సహాయం చేయాలని కోరాడు.

## పంట కోత ప్రయోగం

**రుద్రవరం :** మండలంలోని చిలకలూరు గ్రామంలో పంట ప్రయోగం కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం వ్యవసాయ అధికారి సుమతిఆధ్వర్యంలో శనగ పంటలో 5x5 మిటర్లు విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతు చిలకలూరు గ్రామం లో గోపాల్ రెడ్డి పొలం లో 5x5 మిటర్ల వ్యాసార్థం లో పంట కోత ప్రయోగం చేయగా 3.150 కెజిలు రావడం జరిగిందని తెలిపారు .ఈ లెక్కన ఒక ఎకరాకు సరాసరి 5 నుండి 6 క్వింటల్లా దిగుబడి వస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రాణదాతలకు ఘన సన్మానం

**ఆళ్లగడ్డ :** ప్రాణాలకు తెగించి 36 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సాహస యోధులు మెహరాజ్, సమీర్ లను ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష ఘనంగా సన్మానించారు. ఈరోజు సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్ద గల బహిరంగ ప్రదేశంలో ప్రజాసంఘాలు కుల సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు సిరివెళ్ల మండల కేంద్రంలో గల ప్రముఖుల సమక్షంలో మెహరాజ్ సమీర్లను పూలమాలలతో ఘనంగా సన్మానించి వారు చేసిన సాహసాన్ని సభకు వివరించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ ప్రమాదాలనేటివి అనుకోకుండా ఊహించకుండా హఠాత్తుగా జరుగుతాయని అయితే ఆరోజు బస్సు ప్రమాదం జరిగిన సమయంలో ఒకపక్క బస్సు తగలబెడుతూ భయత్పాతాన్ని కలిగిస్తున్న తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యువకులు ఇరువురు బస్సు అద్దాలను పగలగొట్టి మంటలు చెలరేగుతున్నప్పటికీ 36 మంది ప్రయాణికులను కాపాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అందరిలాగే వారు కూడా మాకెందుకులే అంటూ దూరం నుంచి చూస్తూ నిలబడి ఉంటే ఈరోజు 36 మంది ప్రాణాలు గాలిలో ఉండేవని తమ ప్రాణాలను సైతం లెక్కచేయక అర్థరాత్రి సమయంలో బస్సు అద్దాలను పగలగొట్టి ప్రయాణికులను కాపాడి పదిమందికి ఇరువురు యువకులు ఆదర్శంగా నిలిచారన్నారు. అయితే ప్రభుత్వం మీరు త్యాగాలను మీరు సాహసాన్ని గుర్తించలేదన్న బాధ తనకు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 36 మంది ప్రాణాలను కాపాడిన యువకులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి మంచి అవార్డుతో పాటు రివార్డులను కూడా అందజేయాలని ప్రభుత్వాన్ని ఆయన సభాముఖంగా కోరారు. బీరువాల భాష ప్రసంగాన్ని విన్న సభలోని వారంతా ముక్తకంఠంతో భాష అభిప్రాయానీతో ఏకీభవించా రు. కార్యక్రమంలో పలువురు కుల ప్రజా రాజకీయ పార్టీల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.